ఆంధ్రప్రభ

వరంగల్

బుధవారం 3 నవంబర్ 2004 12 పేజీలు



# ఆదర్శ మహిళా మండలిగా నిలిచిన 'రుద్రమ'

జనగామ, నవంబర్ 2 (కెఎన్ఎన్): నిజమైన మహిళా సాదికారిత సాదించి రాష్ట్రంలోనే అతిపెద్ద మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘంగా పేరుగాంచిన స్థానికి రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం దశమ వార్షికోత్సవం జరుపుకుంటునే వృద్ధ మహిళలకు సేవలందించేందుకు మండలంలోని పసరమడ్ల గ్రామంవద్ద ఈ నెల 6 వతేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా రుద్రమ అనాద వృద్ధ అశ్రమానికి భూమి పూజ కు సిద్ధమవుతోంది.

ఒక్క గ్రామంలో ప్రారంభమైన రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం దినదినం ఎంతో అభివృద్ధి చెందింది. జనగామ ప్రాంతంలోని 5 మండల్లాల్లోని 75 గ్రామాల్లో 12267 మందితో 1 కోటి 60 లక్షల 15 వేలు పొదుపు చేసి రాష్ట్రంలోనే గర్వించదగ్గ స్వయంసహాయక పరస్పర పొదుపు సంఘంగా ఏర్పడింది. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిననాడే సమాజం వికసిస్తుందని అందుకే వంటింటికే పరిమితం కాకుండా పురుషునిపై ఆదారపడి జీవించకుండా స్వంతంగా తమ కాళ్లపై తాము నిరబడాలంటే ఆర్ధి క స్వాలంభన అవసరమని భావించి ఇక్కడి మహిళలంతా ఏకమై ప్రతి గ్రామంలో మహిళలను సమీకరించి పొదుపు ఉద్యమం వైపు మళ్లించడం వల్లే నేడు రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ కోట్లాది రూపాయల పొదుపు చేయగలిగింది. కాకతీయ గ్రామీణ బ్యాంకు ఇప్పటి వరకు 3 కోట్ల 97 లక్షల 21 వెల అప్పు ఇచ్చింది. 1 కోటి 26 లక్షల 73 వేల 740 రూపాయలు ఇంకా కెజిబికి చెల్లించాల్సిఉంది. జిల్లాలోనే ఎంతో ప్రతిభావంతంగా పొదుపు చేసి ప్రభుత్వ ఆలోచనా విదానానికి అనుగుణంగా వ్యవహరిస్తున్నందువల్ల అప్పటి కలెక్టర్ కె.ప్రబాకర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పి.డి చిరంజీవులు రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ భవన నిర్మాణం కోసం గ్రాంటుగా 17 లక్షలు ఇచ్చి సంస్థ అభివృద్ధికి ప్రోత్సహించారు.

ఇందులో సభ్యుల వాట 2 లక్షల 50 వేలు సంఘ నిది నుండి 6 లక్షలు మొత్తం 25 లక్షలచే విలువైన భవనం నిర్మించారు. ఇదే స్ఫూర్తితో రుద్రమ అనాధ వృద్ధ ఆశ్రమ భవనానికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగే కార్యక్రమంలో భారీ నీటిపారుదల శాఖా మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎంపి వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ బస్వారెడ్డి, ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివశంకర్, కెజిబి చైర్మన్ జగన్మోహన్, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్ పాల్గొంటారు.

వరంగల్

ఆంధ్రజ్యోతి

12 మార్చి 2005 శనివారం 20 పేజీలు




# మహిళలు విద్యావంతులైతేనే అభివృద్ధి: పిడి శ్రీధర్





రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ సభ్యులకు రుణాల చెక్కులు పంపిణీ చేస్తున్న డిఆర్‌డిఏ పిడి శ్రీధర్, హాజరైన మహిళలు

జనగామ,మార్చి11(ఆన్‌లైన్):సమాజంలోని మహిళలు కనీసం డిగ్రీ వరకైనా విద్యనభ్యసిస్తే పురుషులకు ధీటుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందవచ్చునని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు ప్రాజెక్టు అధికారి చిత్తూరి శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జనగామలోని రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి సొసైటీ చైర్మన్ చిర్ర సుగుణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా శ్రీధర్ పాల్గొని ప్రసంగించారు. రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ 13,500మంది సభ్యులతో చక్కటి పొదుపు చేస్తూ జిల్లాలోనే ఒక సమర్థవంతమైన సొసైటీగా పేరుగడించడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు 10వ తరగతి వరకు మాత్రమే చదివి మధ్యలో మానేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. బడి మానేసిన బాలికలకు వివాహాలు చేయడం శోచనీయమన్నారు. మేనరికపు వివాహాల వల్ల కుంటి, చెవుడు, మూగ పిల్లలు జన్మిస్తున్నారని తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టాలంటే ప్రతి బాలిక కనీసం డిగ్రీ వరకైనా చదివితే దీన్ని అరికట్టవచ్చునన్నారు. బాలికల చదువుకు డిఆర్‌డిఎ, బ్యాంకులు, మ్యాక్స్ సొసైటీల ద్వారా తగిన ఆర్థిక సహకారం అందిస్తే బాగుంటుందన్నారు. చదువుకున్న మహిళలకు ఉపాధి కల్పించేందుకు తగిన విధంగా సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రుద్రమ వృద్ధాశ్రమానికి వెలుగు సమైఖ్య సంఘాల నుంచి విరాళాలు సేకరించి జిల్లాలోని అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించాలని శ్రీధర్ సూచించారు. కార్యక్రమంలో కాకతీయ గ్రామీణ బ్యాంకు మేనేజర్ టిఎల్ హరిహరన్ మాట్లాడుతూ తమ బ్యాంకు శాఖలు మొత్తం 43 ఉండగా, రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీని 44వ శాఖగా భావిస్తూ తాము పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 55లక్షల విలువైన రుణాల చెక్కులను ఆయన సొసైటీ చైర్మన్ సుగుణకు అందించారు. ఈ సమావేశంలో నాబార్డు ఏజిఎం జి.నాగభూషణం, కెజిబి మేనేజర్ బిడికె అప్పారావు, జనగామ, దేవరుప్పుల ఎంపిపిలు దూపటి రాజేశ్వరి, కోతి ఉప్పలయ్య, ఎంఆర్‌ఓ కె. ప్రసాదరావు, పోతన సూపర్‌బజార్ చైర్మన్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, క్రిబ్‌కో అధికారులు జి.కృష్ణారావు, డిఆర్ రావు, జాకబ్, గ్రేస్ కస్తూరి, రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ సభ్యులు సుమారు వేయి మంది పాల్గొన్నారు.

# డివిజన్‌లో మహిళా దినోత్సవ ర్యాలీలు

జనగామ, మార్చి 11(ఆన్‌లైన్): మహిళా సాధికారత దినోత్సవం సందర్భంగా జనగామ డివిజన్ వ్యాప్తంగా శుక్రవారం భారీ ఎత్తున మహిళా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. జనగామ పట్టణంలోని రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో వందలాది మహిళలు పాల్గొన్నారు. పలువురు వక్తలు పాల్గొని మహిళా సాధికారత చట్టాల గురించి వివరించారు.



గోవర్ధనగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

## ఓబుల్‌కేశవాపూర్‌లో...

జనగామ మండలం ఓబుల్‌కేశవాపూర్ గ్రామంలో శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదర్శ మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సదస్సులో సర్పంచ్ బిడికె ఇందిర ముఖ్య అతిథిగా పాల్గొని మహిళల రాజకీయ, సామాజిక చైతన్యంతో అన్ని రంగాలలో ముందంజలో

## గోవర్ధనగిరిలో...

**రఘునాథపల్లి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో లోడి సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో మార్గదర్శి మహిళా సమాఖ్య స్వయం సహాయక సంఘం మహిళలు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళా సమస్యలు, హక్కులు, బాల్యవివాహాలు, అత్యాచారాలు, వరకట్న వేధిం

ఎస్.మరియ, సమాఖ్య అధ్యక్షురాలు పిట్టల పూల, ఎ.నాగమ్మ,ఎలీషా, హైమావతి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుందారంలో...

**లింగాలఘణపురం:** మండలంలోని కుందారం గ్రామంలో శుక్రవారం రుద్రమదేవి మ్యాక్స్‌సొసైటీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించి మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దా

జనగామ జిల్లా

వరంగల్ 13

ఆంధ్రజ్యోతి



The Largest Circulated Telugu Daily

వరంగల్ వార్త

శనివారం 12, మార్చి 2005 20 పేజీలు



# స్వయంసేవక సంఘాలకు మ్యాక్స్ ఆదర్శం



రూ.55 లక్షల చెక్కును సుగుణకు అందజేస్తున్న కెజిబి చైర్మన్, డిఆర్‌డిఎ పిడి

జనగామ టౌన్, మార్చి 11 (ప్రభాతవార్త): మహిళా పొదుపు సంఘాలలో జనగామ రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటీ దినదినాభివృద్ధి చెందుతూ జిల్లాలోనే పేరు ప్రఖ్యాతలు సాధిస్తుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు ప్రాజెక్టు అధికారి సిహెచ్. శ్రీధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటీలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఆ సొసైటీ చైర్మన్ చిర్ర సుగుణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళలనుద్దేంచి ఆయన మాట్లాడుతూ 13,500 మంది సభ్యులు ఉన్న ఈ సొసైటీ జిల్లాలోనే స్వయంసేవక సంఘాలలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ టి ఎల్. హరిహరల్ మాట్లాడుతూ 3500 మంది ఖాతాదారులతో 36 మంది సిబ్బంది, 17 మంది బోర్డు డైరెక్టర్స్‌తో కొనసాగుతున్న కాకతీయ గ్రామీణ బ్యాంక్‌లో43 శాఖలు ఉన్నాయని ఇందులో రుద్రమదేవి ఒక శాఖగా తాము భావిస్తూ 44 శాఖలుగా పని చేస్తున్నామని తెలిపారు. తాము వారికి అందించిన రుణాలు సక్రమంగా చెల్లించడంతో ప్రస్తుతం రూ. 55 లక్షల రుణాలను అందించే చెక్కును సంస్థ అధ్యక్షురాలు సుగుణకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో నాబార్డు ఎజిఎం జి.నాగభూషణం, కాకతీయ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అప్పారావు, దేవరుప్పుల మండల ఎంపిపి కోతి ఉప్పలయ్య, జనగామ ఎంపిపి దూపటి రాజేశ్వరి, జనగామ ఎమ్మార్వో ప్రసాద్‌రావు, సూపర్ బజార్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 503 మంది మహిళలకు రూ.70 లక్షల 5 వేలు పంపిణీ చేసినట్లు సంస్థ సిఇఓ సుంకరి యాదగిరి,మరియు తాల్క లక్ష్మన్‌లు తెలిపారు. ఈ సమావేశానికి వేయి మంది మహిళలు హాజరయ్యారు.

ఈనాడు
వరంగల్
శనివారం 12 మార్చి 2005 ★ 20 పేజీలు

# మహిళలు పొదుపు ఉద్యమాలకే పరిమితం కావద్దు

జనగామ, మార్చి 11 (న్యూస్‌టుడే):మహిళలు పొదుపు ఉద్యమాలకే పరిమితం కాకుండా మహిళలు విభిన్న రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సి. హెచ్. శ్రీధర్ కోరారు. రుద్రమదేవి మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. స్థానిక రుద్రమ భవనంలో సంస్థ అధ్యక్షురాలు చిర్ర సుగుణ అధ్యక్షతన జరిగిన సభలో పీడీ శ్రీధర్ మాట్లాడారు. 13500 మంది మహిళా సభ్యులతో ఉప్పెనలా ఎగసి పొదుపు ఉద్యమానికి పర్యాయపదంలా నిలుస్తున్న రుద్రమ సభ్యులు స్త్రీ విద్యపై దృష్టిసారించాలన్నారు. మహిళలు సంఘటిత శక్తితో సాధిస్తున్న విజయాలను పురుషులకు తెలియజెప్పాలని, వారి సభలకు పురుషులను ఆహ్వానించాలన్నారు. బాల్య వివాహాలు, మేనరికాల వల్ల ఎదురయ్యే సమస్యలను ఆయన వివరించారు. బాలికల 10వ తరగతితో చదువుకు దూరం చేయవద్దని వారికి ఉన్నత విద్యను అందిస్తే తాము ఉపాధి మార్గాలు చూపుతామన్నారు.



రుణాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న పీడీ శ్రీధర్

రుద్రమ వృద్ధాశ్రమంలో వెలుగు సభ్యులకు చోటు కల్పించాలన్నారు. కాకతీయ గ్రామీణ బ్యాంకు చైర్మన్ టి. ఎల్. హరిహరన్ మాట్లాడుతూ తమ 43 బ్యాంకు శాఖలతో పాటు రుద్రమ సంస్థను కూడా తమ శాఖ లాగే పరిగణిస్తామన్నారు. రుణాల వినియోగం, తిరిగి చెల్లింపులో 'రుద్రమ' సంస్థ ఆదర్శంగా ఉందన్నారు. నాబార్డ్ ఎ.జి.ఎం. జి.నాగభూషణం, కె.జి.బి. మేనేజర్ బి.డి.కె. అప్పారావు, ఎంపీపీలు దూపటి రాజేశ్వరి, కోతి ఉప్పలయ్య, జనగామ ఎమ్మార్వో ప్రసాదరావు, కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సంస్థ సీఈఓలు సుంకరి యాదగిరి, తాళ్ల లక్ష్మణ్, క్రిషి అధికారులు కృష్ణారావు, డి.ఆర్. రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 503 మంది సభ్యులకు రు. 70 లక్షలను చిరు వ్యాపారాల నిమిత్తం రుణంగా అందజేశారు. ఇందులో కె.జి.బి. రు. 55 లక్షలు రుణంగా అందజేసింది.

ఈనాడు
వరంగల్
★ 20 పేజీలు
శుక్రవారం 11 మార్చి 2005

## నేడు రుణాల పంపిణీ

జనగామ, మార్చి 10 (న్యూస్‌టుడే):అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక రుద్రమదేవి మాక్స్ నిర్వహిస్తున్న వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం 350 మందికి ఆర్థిక రుణాలను అందించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు ఎస్.యాదగిరి, టి.లక్ష్మణ్ తెలిపారు. కాకతీయ గ్రామీణ బ్యాంకు జనగామ శాఖ రు.70 లక్షలను రుణంగా మంజూరు చేసిందని, వారోత్సవాల ముగింపు సందర్భంగా తమ సంస్థ సభ్యులు 350 మందికి వ్యాపారాల నిమిత్తం ఈ రుణాలను మంత్రి పొన్నాల లక్ష్మయ్య ద్వారా అందజేయనున్నట్లు వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ శివశంకర్, నాబార్డు అధికారులు, కేజీబీ ఉన్నతాధికారులు ఈ ఉత్సవంలో పాల్గొంటారని వారు తెలిపారు.

## మహిళలు పొదుపు ఉద్యమాలకే పరిమితం కావ[...]

జనగామ, మార్చి 11 (న్యూస్‌టుడే):మహిళలు పొదుపు ఉద్యమాలకే పరిమితం కాకుండా మహిళలు వివిధ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సి.హెచ్.శ్రీధర్ కోరారు. రుద్రమదేవి మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. స్థానిక రుద్రమ భవనంలో సంస్థ అధ్యక్షురాలు చిత్ర సుగుణ అధ్యక్షతన జరిగిన సభలో పీడీ శ్రీధర్ మాట్లాడారు. 13500 మంది మహిళా సభ్యులతో ఉప్పెనలా ఎగసి పొదుపు ఉద్యమానికి పర్యాయపదంలా నిలుస్తున్న రుద్రమ సభ్యులు స్త్రీ విద్యపై దృష్టిసారించాలన్నారు. సంఘటిత మహిళలు పురుష శక్తితో సాధిస్తున్న విజయాలను పురుషులకు తెలియజెప్పాలని, వారి సభలకు పురుషులను ఆహ్వానించాలన్నారు. బాల్య వివాహాలు, మేనరికాల వల్ల ఎదురయ్యే సమస్యలను ఆయన వివరించారు. బాలికల 10వ తరగతితో చదువుకు దూరం చేయవద్దని వారికి ఉన్నత విద్యను అందిస్తే తాము ఉపాధి మార్గాలు చూపుతామన్నారు. రుద్రమ వృద్ధాశ్రమంలో వెలుగు సభ్యులకు చోటు కల్పించాలన్నారు. కాకతీయ గ్రామీణ బ్యాంకు చైర్మన్ టి.ఎల్.హరిహరన్ మాట్లాడుతూ తమ 43 బ్యాంకు శాఖలతో పాటు రుద్రమ సంస్థను కూడా తమ శాఖ లాగే పరిగణిస్తామన్నారు. రుణాల వినియోగం, తిరిగి చెల్లింపులో 'రుద్రమ' సంస్థ ఆదర్శంగా ఉందన్నారు. నాబార్డ్ ఎ.జి.ఎం. జి.నాగభూషణం, కె.జి.బి. మేనేజర్ బి.డి.కె. అప్పారావు, ఎంపీపీలు దూపటి రాజేశ్వరి, కోతి ఉప[...] ఎమ్మార్వో ప్రసాదరా[...] కులు చెంచారపు [...] సీతఊడలు సుంక[...] లక్ష్మణ్, క్రిషి [...] డి.ఆర్.రావు త[...] ఈ సందర్భంగా [...] రు.70 లక్ష[...] నిమిత్తం [...] ఇందులో [...] రుణంగా అ[...]



రుణాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడు[...]

ఈనాడు
వరంగల్
★ 20 పేజీలు
శనివారం 12 మార్చి 2005

# జనగామ టైమ్స్

( జాతీయ సామాజిక, రాజకీయ వార పత్రిక)

ఎడిటర్ : చల్లా అశోక్ వర్ధన్ రెడ్డి, బి.ఏ.,బి.ఎల్.,

అసోసియేట్ ఎడిటర్: చీల కిరణ్‌కుమార్ గుప్త, ఎం.ఏ., గురువారం 10-3-2005 పేజీలు : 8 వెల : 2-00




## మహిళాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న రుద్రమదేవి మ్యాక్స్ లిమిటెడ్

(జనగామ టైమ్స్ ప్రతినిధి - జనగామ):

రుద్రమ దేవి మహిళా మ్యాక్స్ లిమిటెడ్ జనగామ ఆద్వర్యంలో డివిజన్ లోని జనగామ, రఘునాధపల్లి, నర్మెట్ట, దేవరుప్పుల, బచ్చన్నపేట ,లింగాలఘనపుర్ ,నల్గొండ జిల్లాలోని ఆలేరు,గుండాల మండలలాలోని 122 గ్రామాలలో 13,500మంది సభ్యురాండ్ల చేత "మహిళా- పొదుపు" కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత పేద మహిళా సభ్యురాండ్ల తో నేలకు రూ. 30 చొప్పున పొదుపు ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు పొందుతూ వరంగల్ జిల్లాలో మంచి మ్యాక్స్ సోసైటి గా పేరు తెచ్చుకుందని నిర్వహకులు తెలిపారు. 1997 నుండి 2005 వరకు గత తొమ్మిది సంవత్సరాలుగా మార్చి 8 వరోజును ఒక పండుగలా జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. పురుషాధిక్య ప్రపంచంలో 1908 వ సంవత్సరంలో మార్చి 8 వ తేదిన న్యూయార్క్‌లో మహిళలు గర్జన చేశారని, 1910వ సంవత్సరంలో కొపెన్ హెగెన్ పట్టణంలో జరిగిన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు మహాసభ మార్చి 8 ని అంతర్జాతీయ మహిళ దినోత్సవంగా గుర్తించారని, అప్పటి నుండి అనేక దేశాలలో స్త్రీలు తమ హక్కుల కోసం నేటికి పోరాడుతూ ఇలాంటి అంతర్జాతాయ మహిళ శ్రామిక దినాలను ఒక పండుగలా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. తమ సోసైటి గత సంవత్సరం మార్చి 9 నాటికి డివిజన్ లోని తొమ్మిది ఏరియాలలోపని చేస్తూం డెదని కొత్తగా మరో 3 మూడు ఏరియాలలో ప్రారంభమైనవని వారు తెలిపారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ గ్రామీణ బ్యాంక్ జనగామ శాఖ నుండి 350 మంది వ్యాపారం చేసుకొన్న మహిళలకు,చిన్న వ్యాపారాలు,కిరాణం, సైకిల్ షాప్,హోటల్,ఆటోరిపేర్,జీపు,ట్రాక్టర్ రిపేర్, ఎస్‌టిడి బూత్,కోళ్ళఫారాలు ,డిష్,మొదలైన వ్యాపారాల అభివృద్ధి కొరకు రూ॥5000ల నుండి 30,000 వేల రూపాయల వరకు ఋణాలను ఇవ్వాలని రూ ॥70 లక్షల రూ॥ ల చెక్కులను కాకతీయ గ్రామీణ బ్యాంక్ జనగామ శాఖ వారు ఋణాన్ని మంజూరి చేస్తున్నమని తెలిపినట్లు వారు తెలిపారు. రుద్రమ అనాథ ఆశ్రమం ఈ రాబోయే మార్చి 2005 నుండి ప్రభుత్వ సహకారంతో భవన నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించి 2006 జనవరి మాసం నుండి 250 మంది నిరుపేద వృద్ధ అనాధ మహిళలకు భోజన వసతి కల్పించి వారిని పోషించాలనేది లక్ష్యముగా పెట్టుకొని, పనులు ప్రారంభించనున్నందున ఇందుకు ప్రతి సభ్యురాలు తమకు తోచిన సహాయాన్ని అందించి ప్రభుత్వ సహాయాన్ని కూడా కోరాలని మీ అందరి ఆదరాభిమానాలతో అనాథ ఆశ్రమం నిర్వాహించి అనాధలను ఆదుకోవాలనేది రుద్రమ దేవి మ్యాక్స్ సోసైటి కొరికగా వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 13 ఎకరాల స్థలం కాకుండా అట్టి దానిని 20 ఎకరాల వరకు కొనుగోలు చేసి అట్టి భూమిలో పండ్ల తోటల పెంపకం వేపగింజల నుండి నూనె తీయడం, వానపాముల ద్వారా ఎరువులు తయారి నర్సరీ రేజింగ్ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు,ఈ 20 ఎకరాల స్థలంలో వచ్చే ఆదాయం ద్వార ఆశ్రమం నిర్వహించాలనే సంకల్పంతో ఉన్నట్లు వారు తెలిపారు.

జనగామ డివిజన్ ప్రజలకు, మహిళలకు మహాశివరాత్రి పర్వదిన మరియు అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు..

రి.నెం.AMC/WGL/DCO/98/98

# రుద్రమ దేవి మహిళా మ్యాక్స్ లిమిటెడ్ జనగామ

జనగామ వారు నిర్వహిస్తున్న గ్రామాలలో మార్చి 11 శుక్రవారం రోజున ప్రతి గ్రామాన గొప్ప ఊరేగింపు మరియు బహిరంగ సభ

**నిర్వహణ : రుద్రమ దేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లి.,**

**ఇ.నెం.2-5-2/13, రుద్రమదేవి రోడ్, అండర్ బ్రిడ్జిదగ్గర, జనగామ, జిల్లా॥ వరంగల్**

**ఫోన్ : 223140** (o) **223059** (R) ,Cell :9440170176

వరంగల్

ప్రజాశక్తి

8 పేజీలు

శుక్రవారం 24-12-2004

శుక్రవారం 24-12-2004

# మహిళల పొదుపు హర్షించదగింది : ఆర్‌ఆర్. బిల్లే




రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌ఆర్. బిల్లే.

(ప్రజాశక్తి విలేకరి - జనగామ)

రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలు చేస్తున్న పొదుపు హర్షించదగిందని, తమ వంతు సహకారంగా భవిష్యత్‌లో ఋణాలు అందజేస్తామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్ఆర్. బిల్లే అన్నారు. తమ బ్యాంక్ శాఖల మేనేజర్లతో గురువారం జనగామలోని రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీని సందర్శించాడు. ఈ సందర్భంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించి కంప్యూటర్ గదిని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి సంస్థ అధ్యక్షురాలు మేకల వెంకటలక్ష్మి అధ్యక్షత వహించగా ఆర్ఆర్. బిల్లే మాట్లాడుతూ అనాటి రాణి రుద్రమను ఆదర్శంగా తీసుకుని ఈనాడు జనగామ ప్రాంత మహిళలు పొదుపు ఉద్యమంగా ఏర్పడడం అభినందించదగిందన్నారు. ఆడవాళ్ల పొదుపు అఖండ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా సంస్థ మేనేజర్‌ను కొనియాడారు. 12,267 మహిళలతో 1కోటి 70లక్షల రూపాయలు పొదుపు చేయడం, నాలుగున్నర కోట్ల కాకతీయ గ్రామీణ బ్యాంక్ లింకేజి కలిగి ఉండడం హర్షించదగిందన్నారు. బ్యాంక్‌లను తలపించే విధంగా మహిళలు తమ పొదుపు చేస్తున్నారన్నారు. అసిస్టెంట్ మేనేజర్ రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ చేస్తున్న కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ఎస్‌బిఐ శాఖ మేనేజర్లు, ఫీల్డు ఆఫీసర్లు పని చేయాలన్నారు. తమ తమ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అప్పు, పొదుపుకే కాకుండా జీవనోపాధిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చెందాలని కోరారు. కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ జగన్మోహన్ మాట్లాడుతూ 2000 సంవత్సరం నుండి 16 రకాలుగా నాలుగున్నర కోట్ల రూపాయలు రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీకి అప్పుగా ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఋణాలు ఇవ్వడానికి కూడా తాము ముందుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఎజిఎం రఘునందన్, ఎపి కేర్ కో-ఆర్డినేటర్ రమేష్, బాలచిన్నపురెడ్డి, సత్యనారాయణ, బ్రాంచి మేనేజర్ బిడికె. అప్పారావు, రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ సిఇఒ సుంకరి యాదగిరి, కో-ఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, బోర్డు డైరెక్టర్లు, ఎస్‌బిఐ శాఖల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు. జ్యోతి మహిళా పొదుపు సంఘం పెద్దపహాడ్‌కు 50వేల రూపాయల ఋణాన్ని ఈ సందర్భంగా అందజేశారు.

వరంగల్ ఆంధ్రజ్యోతి



24 డిసెంబర్ 2004 శుక్రవారం 20 పేజీలు

## మ్యాక్స్ సొసైటీని సందర్శించిన ఎస్‌బిఐ బృందం

జనగామ, డిసెంబర్ 23(ఆన్‌లైన్): జనగామలోని రుద్రమదేవి మ్యాక్స్‌సొసైటీ సంస్థను గురువారం ఎపి కేర్‌సంస్థ ఎస్‌బిఐ రాష్ట్ర అధికారుల బృందం సందర్శించి సంస్థపనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మేకల వెంకటలక్ష్మి అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో సిఇఓ సుంకరి యాదగిరి, కో- ఆర్డినేటర్ లక్ష్మణ్ సంస్థ పనితీరును అధికారుల బృందానికి వివరించారు. ఈ సందర్భంగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటి జనరల్ మేనేజర్ ఆర్‌ఆర్ బిల్లే కంప్యూటర్ విభాగాన్ని ప్రారంభించి 2005 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంస్థను సందర్శించిన బృందంలో కేర్ ఎపి కో- ఆర్డినేటర్ రమేష్, బాలచిన్నపరెడ్డి, ఎస్‌బిఐ ఎజిఎం రఘునందన్, కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వి.జగన్‌మోహన్, ఎస్‌బిఐ మేనేజర్ బిడికె అప్పారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Phone Nos: 2425323

8-1-462, R.P. Road,
C/O. Ashwini Book Suppliers
Secunderabad - 500 003
Phone Nos: 7702722
Cell No: 98491 49888

Ref. No. KGB/Jangaon br.

Date:06-10-2004

**VALUATION REPORT ON FAIR MARKET VALUE OF THE BLDG. BEARING H.NO: 2-6-95/2 AND OPEN PLOT BESIDE THE HOUSE AT KURMA VEEDHI OF JANGAON TOWN AND MANDAL OF WARANGAL DIST. BELONGING TO SMT. Y. PADMA (W/O. SRI. BALARAJU) FOR BANK PURPOSE.**

As per the instructions of the Br. Manager, KGB Jangaon, Warangal and in the presence of the representative of the assessee, the above mentioned bldg. property is inspected on 04-10-2004 to assess the present market value for the purpose of pledging it in KGB Jangaon br. All the relevant information and particulars gathered are summarized as under:

## LOCATION:

The subject bldg. property as said is bearing H.No: 2-6-95/2 at Kurmavada, Jangaon town and mandal of Warangal dist. The locality is developed as residential type and is near to Jangaon Bus stand. The boundaries of the subject property are:

| | | |
|---|---|---|
| NORTH | : | Open place of vendor |
| SOUTH | : | Open place of Narsinga Rao |
| EAST | : | M.C. Road |
| WEST | : | House of Ramakka |

## HISTORY:

It is observed that the assessee purchased an open plot of 66.66Sq.yds. from the Vendor through regd. Doct. the presence of Sub-Registrar, Jangaon of Warnagal dist. Later on after obtaining permission from Jangaon town and the bldg. is constructed newly. And the same assessee also purchased an open plot of 73.33Sq.yds. from the Vendor through regd. Doct.

## DESCRIPTION OF THE BLDG.:

It is observed that the subject bldg. is found to be constructed as framed structure in Ground floor only. The Ground floor accommodates One front drawing room, one bed room and one kitchen, external toilet. The plinth area of the Ground floor is found to be 480 Sft. The bldg. is supplied with all services such as Water supply, Sanitary and Electrical type.

## SPECIFICATIONS OF STRUCTURE:

| | | |
|---|---|---|
| Footings, columns, beam and slab | : | RCC in 1:2:4 |
| Basement | : | CRS Masonry in CM 1:6 |
| Superstructure | : | Brick work in CM |
| Flooring | : | Polish Shabad type |
| Joinery | : | CTW doors/ windows |
| Roofing | : | RCC in 1:2:4 |

## METHOD OF VALUATION:

The method of valuation adopted in this case is land and building method. The valuation of the land is done based on the prevailing price of land in the locality as shown below:

ఈనాడు
వరంగల్
శనివారం 27 నవంబరు 2004 ★ 16 పేజీలు

పొదుపు సంఘాల పనితీరుపై

# అచ్చెరువొందిన ఆఫ్రో ఆసియా దేశాల ప్రతినిధులు

జనగామ, నవంబరు 26 (న్యూస్‌టుడే):నలుగురు మహిళలు ఒక్క చోట ఇమడలేరనే నానుడి తప్పు అని రుజువు చేస్తూ వేలాది మంది మహిళలు పొదుపు పొదుపు సంఘాలు స్థాపించి బ్యాంకును ఏర్పరచుకున్న తీరు చూసి ఆఫ్రికా, ఆసియా, తదితర ఖండాలకు చెందిన 12 దేశాల ప్రతినిధులు అచ్చెరువొందారు. 'మైక్రోక్రెడిట్, మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ఫర్ రూరల్ పూర్' అనే అంశంపై హైద్రాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ(ఎన్ఐఆర్‌డీ)తో అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణకు వచ్చిన 12 దేశాల ప్రతినిధులు శుక్రవారం జనగామ నియోజకవర్గంలో వివిధ మహిళా పొదుపు సంఘాల పనితీరును పరిశీలించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న 'గృహిణి' పథం అమలును పెంబర్తి గ్రామంలో వారు పరిశీలించారు. ఎన్ఐఆర్‌డీ డిప్యూటీ డైరక్టర్ రిజ్వానా నేతృత్వంలో సూడాన్, ఫిలిప్పైన్స్, ఉగాండా, రష్యా, అల్జీరియా, మయన్మార్, శ్రీలంక, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, జార్జియా, ఘనా, దారుస్సలాం దేశాల ప్రతినిధులు పెంబర్తిలో డీఆర్‌డీఏ పథకాలను పరిశీలించారు. మహిళలు సంఘాలుగా ఏర్పడి ఆర్థిక స్వావలంబనను సాధిస్తున్న తీరును ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచి రామచంద్రంతో సమావేశమయ్యారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి స్థానిక పరిపాలన విశేషాలు తెలుసుకున్నారు. గృహిణి పథకంలో ఇండ్ల నిర్మాణం గురించి వివరాలు సేకరించారు. పెంబర్తి హస్తకళా కేంద్రాన్ని సందర్శించి కళాకారుల నైపుణ్యాన్ని ప్రశంసించి కళా ఖండాలు కొనుగోలు చేశారు.

**రుద్రమ-విజయానికి-విశ్వాసానికి ప్రతీక:**

రుద్రమ మాక్‌సొసైటీ జనగామ కేంద్రంగా పొదుపు సంఘంగా ప్రారంభమై 5ఏళ్లలోనే 5 మండలాల్లో 75 గ్రామాలకు విస్తరించి 12 వేల మంది సభ్యులతో రు.10 కోట్ల టర్నోవర్‌తో బ్యాంకు స్థాయిని సంతరించుకున్న వైనాన్ని తెల్సుకున్న ప్రతినిధులు ఆశ్చర్య చకితులయ్యారు. స్థానిక రుద్రమ భవనాన్ని సందర్శించి బోర్డు ఆఫ్ డైరక్టర్స్‌తో సమావేశమయ్యారు. డీఆర్‌డీఏ అధికారులు ప్రశాంత్‌కుమార్, వసుమతిలు మాక్‌సొసైటీ కార్యక్రమాలను, విజయాలను వివరించారు. 12 వేల మంది సభ్యులతో సంస్థ సాఫీగా నడవడం, 98 శాతం రుణాల రికవరీని సాధించడం పట్ల వారు ఆసక్తిని కనబర్చారు. రుద్రమ సంస్థ ప్రతినిధులు 'దాచుకోండి.. దాచుకోండి ధనమొకచోట' అనే పాట పాడగా సందర్శకులు శృతి కలిపారు. ఇది మర్చిపోలేని అనుభూతి'గా పేర్కొన్నారు. మహిళా శక్తికి, పరస్పర విశ్వాసానికి రుద్రమ ప్రతీక అన్నారు. డీఆర్‌డీఏ కార్యక్రమాలు, పొదుపు, సంఘాలకు సహకారాన్ని అభినందించారు. తమ దేశాలలో ప్రభుత్వాలు మహిళాభివృద్ధికి చేయాల్సింది ఎంతో ఉందన్నారు. రుద్రమ సంస్థ వ్యవస్థాపకులు ఎస్.యాదగిరి, టి.లక్ష్మణ్, అధ్యక్షురాలు ఎం.వెంకటలక్ష్మి, కార్యదర్శి కె.అరుణ, తదితరులను వారు అభినందించారు. అనంతరం వారు దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలో స్నేహ మాక్‌సొసైటీని సందర్శించారు.

# INDIAN MEDICAL ASSOCIATION
## ANDHRA PRADESH STATE BRANCH

Jangaon.
Date : 22-11-2004

Dr. D. Lava Kumar Reddy,
Vice President, IMA AP State
Ph: 98487 43560.

To
Dr. Y.S. Rajashekar Reddy
Hon'ble Chief Minister, A.P.

Respected Sir,

On behalf of IMA AP State we extend a hearty welcome to Jangaon. I state to submit the following few issues to be redressed :

- A.P. State with 8 Crore population, and 60,000 MBBS graduates unfortunately is very poorly represented in (Medical Council of India (MCI)). We hardly have 3 members from our State. States like Goa, Manipur with less than 2000 medical graduates have also 3 members in MCI. This is highly shocking and damaging for a state like A.P., which is a trend better in the entire country in the political field and in many other fronts. We must have one MCI member for every 5000 medical graduates. Thus we deserve atleast 15 members from our state. Hence, we request our Hon'ble Chief Minister Dr. Y.S. Rajashekar Reddy garu to pressurize the Central Govt. to amend the rules in this regards.
- IMA A.P. State wants to run a free Emergency Clinic in Tirupathi. Almost every doctor likes to visit Tirupathi atleast once in a year to have a darshan of Lord Venkateshwara, with families, not only from A.P. but from neighbouring states and also NRI's. IMA A.P. State wond like to build a Guest House at Tirupathi. It's our appeal to allot atleast one acre of Land at Tirupathi free of cost or at a nominal rate for the above purpose.
- It's a matter of pride for all of us, that you belong to the medical fraternity. I take this opportunity on behalf of IMA AP State to extend an invitation to kindly inaugurate the Annual Medical Conference Scheduled on 11th Dec' 04 at Warangal.

Myself, and the State President and other executive members will meet you personally at a later date.

with warm regards.

Yours faithfully

Dr. P.P.R. VITTAL
Past President IMA AP State

Dr. D. LAVA KUMAR REDDY
Vice President IMA AP State

వరంగల్ ఆంధ్రజ్యోతి

27 నవంబర్ 2004 శనివారం 20 పేజీలు



# జనగామలో అంతర్జాతీయ శిక్షణ సంస్థ బృందం పర్యటన

జనగామ, నవంబర్ 26(ఆన్‌లైన్): హైదరబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్(ఎన్ఐఆర్‌డి)లో గ్రామీణ అభివృద్ధిపై శిక్షణ పొందుతున్న వివిధ దేశాల అధికారుల బృందం శుక్రవారం జనగామలో పర్యటించి మహిళా మ్యాక్స్ సొసైటీని, మహిళా పొదుపుసంఘాలు, గ్రామపంచాయతీలను సందర్శించి పనితీరును పరిశీలించిం ది. ఎన్ఐఆర్‌డి సెంటర్‌లో భారత గ్రామీణ పొదు పు-అభివృద్ధి తదితర అంశాలపై నెలరోజులపాటు శిక్షణకో సం వచ్చిన రష్యా, ఉగాండ, మయన్మార్, ఇండోనేషియా, ఉజ్బేకిస్తాన్, ఫిలిప్పిన్స్, శ్రీలంక, సూడాన్, జార్జియా, ఘనా దేశాలకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు శిక్షణ లో భాగంగా క్షేత్రాల పరిశీలన నిమిత్తం పొదుపుసంఘాలను సందర్శించారు. ఎన్ఐఆర్‌డి అధికారులు డాక్టర్ ఎ.రిజ్, డాక్టర్ రఘునాథ్‌రెడ్డి, డాక్టర్ క్రిష్ణవేణి ఆధ్వర్యంలో 17మంది సభ్యుల బృందం ఈ ప్రాంతంలో పర్యటించింది. బృందం మొదట మండలంలోని పెంబర్తి గ్రామాన్ని సందర్శించి బ్రా స్ సొసైటీ పనితీరును పరిశీలించింది. ఈ సందర్భంగా అక్కడ తయారవుతున్న పలు రకాల వస్తువులను పరిశీలించి సమగ్ర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. సర్పంచ్ మేదరి రామచంద్రం అధ్యక్షతన డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించి స్థానిక పొదుపుసంఘాల పనితీరుకు, గ్రామీణ అభివృద్ధి పొదుపుతో మహిళల ప్రగతి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్వయంసహాయక బృందాల సభ్యులు తమ సంఘాల పని తీరు, అనుభవాలు, సాధించిన ప్రగతిని అంతర్జాతీయ బృం దానికి వివరించారు. బృందం సభ్యులు జనగామ పట్ట ణంలోని రుద్రమదేవీ మహిళా మ్యాక్స్ సొసైటీని సందర్శించి లావాదేవీలు, పొదుపు తదితర అంశాలను పరిశీలించారు. మ్యాక్స్ సొసైటీ సిఇఓ సుంకరి యాదగిరి, కో-ఆర్డినేటర్ తాల్కలక్ష్మణ్, చైర్మన్ వెంకటలక్ష్మి పాల్గొని మ్యాక్స్‌సొసైటీ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, నిర్వహణ తీరును బృందం సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా సొసైటీ మహిళలచే ఏర్పాటయిన కోట్లాది రూపాయల పొ దుపుతో మ్యాక్స్ సొసైటీ ముందంజలో ఉండటం కో- ఆపరేటీవ్ వ్యవస్థ ఇండియాలో ఎంతో ఉన్నతస్థాయిలో ఉన్నదనే దానికి నిదర్శనంగా ఉందని బృందం సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం బృందం జనగామ పట్టణం లోని డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణాకేంద్రాన్ని సందర్శించి పరిశీలించింది. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి స్నేహ మ్యాక్స్ సొసైటీ కేంద్రాన్ని బృందం సందర్శించింది. డిఆర్‌డిఎ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఎపిఓ వసుమతి కార్యక్రమంలో పాల్గొని అధికారుల బృందానికి గ్రామీణ ప్రగతిపై వివరాలు అందించారు. ఈ సందర్భంగా ఎన్ఐఆర్‌డి అధికారి రిజ్వానా 'ఆన్‌లైన్'తో మాట్లాడుతూ గ్రామీణ పొదుపు వ్యవస్థపై తమసెంటర్‌లో 25మంది వివిధ దేశాలకు చెందిన ప్రతి నిధులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. బృందంలో సూడాన్ దేశానికి చెందిన కుకుగుమా అలీ (స్థానిక సంస్థల అధికారి), మిస్ రెమిలిన్ ఆర్ రికోటర్ (సీనియర్ వ్యవసాయ శాఖ అధికారి, ఫిలిప్పిన్స్), మిస్టర్ జూలియస్ తుమ్‌విసైజ్ (ప్రాజెక్టు అధికారి, మైక్రోఫైనాన్స్, ఉగాండ), మిస్ సారా ఎన్‌కఫీరో (విద్యాశాఖ కార్యదర్శి, ఉగాండ), మిస్టర్ ఆర్ కిరుబలింగం (అడ్మినిస్ట్రేటీవ్ అధికారి, గ్రామీణ అభివృద్ధి శాఖ, శ్రీలంక), ఇబ్రగిమోవ్ రుస్తుం (ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ డిపార్ట్‌మెంట్ హెడ్, ఉజ్బెకిస్తాన్) తదితరులు పాల్గొన్నారు.





# జనగామ డివిజన్

■ జనగామ ■ పాలకుర్తి ■ రఘునాథపల్లి ■ దేవరుప్పల ■ లింగాలఘణపురం ■ నర్మెట

## మురికి కాలువ పనులకు శంకుస్థాపన

గుమ్మడవెల్లి (లింగాలఘణపురం), నవంబర్ 26 (ప్రభాతవార్త): మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలోని ఎస్.సి కాలనీలో జెడ్‌పిటిసి ఎస్‌జిఎస్‌పై నిధులు రూ.1.30లక్షలతో మురికి కాలువ నిర్మాణ పనులకు సర్పంచ్ నక్క యాదమ్మ, జెడ్పీటీసీ గోసంగి కిష్టయ్యలు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నేలపోగుల ఎంపిటిసి దూసరి గణపతి, టిడిపి జిల్లా కమిటీ సభ్యుడు పోకల శంకరయ్య, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు గణేష్, నాయకులు గండి యాదగిరి, తిరుమల్‌రెడ్డి, కూకట్లమల్లేశం, గోపాలస్వామి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలను పరిశీలించిన అంతర్జాతీయ బృందం

జనగామ, నవంబర్ 26 (ప్రభాతవార్త) :స్వయం సహాయ సంఘాలు, పొదుపు సంఘాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న విధానాన్ని, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు అందిస్తున్న రుణాలు, గ్రామీణాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, చేతి వృత్తుల ద్వారా వృత్తిదారులు పొందుతున్న ఉపాధి తదితర అనేక అంశాలను తెలుసుకునేందుకు 12 దేశాలకు చెందిన 17 మంది ప్రతినిధులు, ముఖ్యమైన అధికారులు శుక్రవారం జనగామప్రాంతంలో పర్యటించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎన్ఐఆర్‌డిఎ) హైదరాబాద్ వారి నేతృత్వంలో ఆఫ్రో ఏషియన్స్ బృందం వారి అంతర్జాతీయ శిక్షణలో భాగంగా ఈ నెల 22నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జరిగే మైక్రో క్రెడిట్ అండ్ మైక్రో ఎంటర్ ప్రైజెస్ ఫర్ రూరల్ పూర్ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు వారు జనగామ ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. ప్రపంచంలోని సుడాన్, ఫిలిప్పైన్స్, ఉగాండా, రష్యా, అల్జీరీయా, మయన్మార్, శ్రీలంక, దరు ఏస్సాలం, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, జార్జియా, ఘనా దేశాలకు చెందిన గ్రామీణాభివృద్ధి శాఖల అధికారుల బృందం పర్యటించింది.

ఈ పర్యటనలో సుడాన్ దేశపు స్థానిక సంస్థల కమీషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇల్హాయా కుకు గుమా అలీ, అదే దేశానికి చెందిన సాంఘీకాభివృద్ధి, పొదుపు, నిర్వాహణ బ్యాంక్ ప్రతినిధి నవాల్ మజ్బూబ్ అబ్దుల్లా, ఫిలిప్పైన్స్‌కు చెందిన వ్యవసాయ పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రెమిలీ ఆర్. రెక్టర్ ఉగాండాకు చెందిన మైక్రో ఫైనాన్స్ ప్రాజెక్టు ఆఫీసర్ జూలి



పెంబర్తిలో డ్వాక్రా గ్రూపు మహిళలతో చర్చిస్తున్న విదేశీ ప్రతినిధులు

యస్ టుంవెసైజ్, అదే దేశానికి చెందిన విద్యాశాఖ కార్యదర్శి, స్టేట్ హౌజ్ ఉపాధ్యక్షుడు సారా ఎస్.కఫీరో, రష్యాకు చెందిన చిన్నతరహా పరిశ్రమల శాఖ చీఫ్ కౌన్సిలర్ వ్లాడిస్లవ్ కసోవ్ అల్జీరియాకు చెందిన కెల్లిస్ సా ఎడిన్, మయన్మార్‌కు చెందిన కుటీర పరిశ్రమలమంత్రిత్వ శాఖ అకౌంటెంట్ తిడార్ ప్యూ, శ్రీలంకకు చెందిన పరిశ్రమల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్.ఎం సమరకూన్, అదే దేశానికి చెందిన గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వాహణాధికారి ఆర్.కిరుబలింగం, దరుఎస్సాలంకు చెందిన ట్విగనైల్ బమన్‌యేగ్‌షాని దుంగురు, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన వ్యవసాయ నీటి పారుదల మంత్రిత్వ శాఖ అధికారి టుర్గుబయ్ సాన్యే, అదే దేశానికి చెందిన గ్రామీణ నీటి పారుదల శాఖ హెడ్ ఇబ్రాగిముప్ రుస్తుం, ఇండోనేసియాకు చెందిన వ్యవసాయ, మానవ వనరుల శాఖ అధికారి హర్యాంటో, జార్జియాకు చెందిన వ్యవసాయ వ్యాపారాభివృద్ధి శాఖ అధికారి లెవన్ కబ్లాడ్, ఘనకు చెందిన ఇస్సాక్ ఆడ్జా, గణ స్థానిక, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్బులియా కరీంలు ఈ పర్యటనలో పాల్గొన్నారు . ఇక్కడ సర్పంచ్ రాంచంద్రం, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రమాదేవి సంస్థను సందర్శించిన ప్రతినిధులు

ప్రపంచ దేశాల ప్రతినిధులు శుక్రవారం పెంబర్తిలో చేతి వృత్తిదారులపనితీరును పరిశీలించిన తర్వాత అక్కడి నుండి నేరుగా జనగామ పట్టణంలో రుద్రమాదేవి మహిళా పొదుపు మాక్స్ సొసైటీని సందర్శించారు. ఇక్కడ రుద్రమాదేవి పొదుపు సంస్థలో పూర్తిగా మహిళల భాగస్వామ్యంతో జరుగుతున్న కార్యక్రమాలను ఆ సంస్థ నిర్వాహకుల ద్వారా, లబ్ధిదారులైన మహిళల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ రిజ్వానా, ఎస్.ఐ.ఆర్.డి అధికారులు కృష్ణవేణి, రఘునాథ్ రెడ్డి, డిఆర్‌డిఎ అడిషినల్ పిడి ప్రశాంత్ కుమార్, ఎపిఒ వసుమతి, రుద్రమాదేవి సంస్థ నిర్వాహకులు యాదగిరి, లక్ష్మన్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

The Largest Circulated Telugu Daily

వరంగల్ వార్త

శనివారం 27, నవంబర్ 2004

20 పేజీలు





# జనగామ

■ జనగామ ■ పాలకుర్తి ■ రఘునాథపల్లి ■ దేవరుప్పల ■ లిం

## అభివృద్ధి పథకాలను

జనగామ ,నవంబర్ 26 (ప్రభాతవార్త) :స్వయం సహాయ సంఘాలు, పొదుపు సంఘాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న విధానాన్ని, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు అందిస్తున్న రుణాలు, గ్రామీణాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, చేతి వృత్తుల ద్వారా వృత్తిదారులు పొందుతున్న ఉపాధి తదితర అనేక అంశాలను తెలుసుకునేందుకు 12 దేశాలకు చెందిన 17 మంది ప్రతినిధులు, ముఖ్యమైన అధికారులు శుక్రవారం జనగామప్రాంతంలో పర్యటించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (ఎన్ఐఆర్డిఎ) హైదరబాద్ వారి నేతృత్వంలో ఆఫ్రో ఏషియన్స్ బృందం వారి అంతర్జాతీయ శిక్షణలో భాగంగా ఈ నెల 22నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జరిగే మైక్రో క్రెడిట్ అండ్ మైక్రో ఎంటర్ ప్రైజెస్ ఫర్ రూరల్ పూర్ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు వారు జనగామ ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. ప్రపంచంలోని సుడాన్, ఫిలిప్పైన్స్, ఉగాండా, రష్యా,అల్జీరియా,మయన్మార్, శ్రీలంక,దరు ఎస్సాలం, ఉజ్బెకిస్తాన్,ఇండోనేషియా ,జార్జియా, ఘనా దేశాలకు చెందిన గ్రామీణాభివృద్ధి శాఖల అధికారుల బృందం పర్యటించింది.

ఈ పర్యటనలో సుడాన్ దేశపు స్థానిక సంస్థల కమీషన్ మేనేజిం డైరెక్టర్ ఇల్యాయా కుకు గుమా అలీ, అదే దేశానికి చెందిన సాంఘీకాభి నిర్వాహణ బ్యాంక్ ప్రతినిధి నవాల్ మజ్బూబ్ అబ్దుల్లా, పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ప్రాజెక్టు ఆఫీసర్




వరంగల్

ప్రజాశక్తి

శనివారం 27-11-2004

8 పేజీలు


# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే ప్రగతి

## ఆస్ట్రియా బృందం పరిశీలన

(ప్రజాశక్తి విలేకరి - జనగామ)

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ద్వారానే ప్రగతి సాధ్యమవుతుందని ఆస్ట్రీయా బృందం అభిప్రాయపడింది: శుక్రవారం ఆస్ట్రీయా ప్రతినిధి బృందం పెంబర్తి, జనగామలలోని పలు స్వయం సేవా సంఘాలను కలిసింది. మైక్రో క్రెడిట్, మైక్రో ఎంటర్‌ప్రైస్ అండ్ రూరల్ పూర్ ఇంటర్నేషినల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి డిసెంబర్ 20 వరకు ఇండియాలోని పలు ప్రాంతాలను సందర్శిస్తుండగా ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ జిల్లాలోని జనగామ ప్రాంతాన్ని సందర్శించారు. హిల్‌టాయ్ కూకు గుమా అలి (సూడాన్), నావల్ మగ్‌జూబ్ అబ్దుల్లా (సూడాన్), రేమల్యా ఆర్.రెక్టోర్ (ఫిలిపిల్స్), జూలీస్ తుమ్‌వేసిగ్ (యుగండా), సరమ్ ఎన్.కపీరో (యుగండా), వి.కోషోవ్ (రష్యా), కెల్లిల్ సాలఫా ఎడిన్ (అల్జీరియా), తిడర్ పాయు (వయన్మార్), హెఎం సమరాకూన్ (శ్రీలంక), ఆర్.కిరుబాలింగమ్ (శ్రీలంక), ట్వింగాలి నాడున్‌గురు (జెరుసలేమ్), తుగుబాయ్ సజీమ్ (ఉజ్బెకిస్తాన్), ఇబ్రగిమో రుస్తామ్ (ఉజ్బెకిస్తాన్), జెబి.హరియాంటో (ఇండోనేషియా), లీవన్ ట్కబ్లాడ్జ (జార్జియా), ఇసాక్ అడ్జా (గానా), అబ్బులియా ఖరీమ్ (గానా)కు చెందిన 17 మంది ఈ బృందంలో ఉండి పలు విషయాలను పరిశీలించారు. ఎన్ఐఆర్‌డికి చెందిన రిజ్వానా ఈ పరిశీలన బృందంలో ఉండి వివరించారు. ఆస్ట్రీయా బృందం శుక్రవారం పెంబర్తి గ్రామంలోని బ్రాస్ సొసైటీని, గ్రామ పంచాయితీని, జనగామ పట్టణంలోని రుద్రమాదేవి మ్యాక్స్ సొసైటీని, డిఆర్‌డిఎను సందర్శించి పలు అంశాలపై పరిశీలనలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆస్ట్రీయా దేశంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్ని అభివృద్ధిలోకి తీసుకురావడం జరిగిందని చిన్న చిన్న సొసైటీలను ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి పరుస్తూ ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నామన్నారు. తాము పలు దేశాలలో సందర్శించి అక్కడ జరిగే కార్యక్రమాలను పరిశీలించడం జరగుతుందన్నారు. ఇతర దేశాలలో జరిగే మంచి కార్యక్రమాలనున తమ దేశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో పేద ప్రజలు ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, సేవా సంఘాలపై ఉందన్నారు. కొందరు కొన్ని వర్గాల వారు కలిసి పని చేయడం హర్షించదగిందని వారిని ఎంత చైతన్యం చేస్తే అంత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ దేశంలో తమ వంతు ఆర్థిక సహకారాలు అందించడంతో పాటు ఇక్కడ జరిగే మంచిని వివిధ దేశాలలో ప్రచారం చేస్తామన్నారు. వీరివెంట ఎన్ఐఆర్‌డికి చెందిన క్రిష్ణవేణి, రత్నారెడ్డి, డిఆర్‌డిఎ ఎపిఒ వసుమతి, అడిషనల్ పిడి ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాతంత్ర
తెలంగాణా దినపత్రిక
శనివారం
25-12-2004

# మహిళాభివృద్ధియే దేశాభివృద్ధికి చిహ్నం

జనగామ డిసెంబర్24 (ప్రజాతంత్ర విలేకరి) మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ది చెందినపుడే దేశాభివృద్ది చెందినట్లవుతుందని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజీఎం ఆర్ ఆర్ బిల్లి అన్నారు.గురువారం జనగామలోని రుద్రమ మ్యాక్స్ సొసైటిని బ్యాంకర్ల బృందం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న పొదుపు ద్వారా మహిళలు స్వయం కృషితో ఎంతో అభివృద్ది చెందాలని,ఆడ పిల్లల చదువుపట్ల నిర్లక్ష్యం వహించరాదని,సొసైటికి కాకతీయ బ్యాంకుల ద్వార రుణాలిస్తామని హామి నిచ్చారు.ఈ కార్యక్రమంలో కెజిబి చైర్మన్ జగన్‌మోహన్,రాంచంద్రారెడ్డి ఎజిఎం,రఘునందన్,సొసైటి సిఇవో సుంకరి యాదగిరి,కోఆర్డినేటర్ లక్ష్మన్,డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటి సాధించిన అభివృద్ది నివేదికను సిఇవో యాదగిరి బ్యాంకర్ల బృందానికి నివేదించారు


హరితాంధ్ర నిర్మాతకు హార్దిక స్వాగతాంజలి
శ్రీమతి సోనియా గాంధీగారు
ఎ.ఐ.సి.సి. అధ్యక్షురాలు
శ్రీ మన్మోహన్ సింగ్ గారు
ప్రధానమంత్రి
శ్రీ ఎం. సత్యనారాయణ గారు
దేవాదాయశాఖా మంత్రి
శ్రీ కేశవరావు గారు
పి.సి.సి. అధ్యక్షులు
హరితాంధ్ర నిర్మాత, అన్నదాత ఆత్మబంధువు, అభివృద్ధి ప్రధాత మన ప్రియతమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు నేడు ముఖ్యమంత్రి హోదాలో ప్రప్రథమంగా జనగామ పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా వారికివే మా హార్థిక స్వాగత సుమాంజలి.
అభివృద్ధి పథకాల వివరాలు : ★ మినీ స్టేడియం శంఖుస్థాపన ★ జూనియర్ కళాశాల భవన సముదాయం శంకుస్థాపన ★ ఎల్లంల జనగామ రోడ్డు పనులకు శంకుస్థాపన ★ 33/11 కె.వి. సబ్‌స్టేషన్ ప్రారంభం ★ 132/33 కె.వి. సబ్ స్టేషన్ శంకుస్థాపన ★ పాడి రైతులకు చెక్కుల పంపిణీ ★ షామీర్‌పేటలో భూమి అభివృద్ధి పథకం ప్రారంభం ★ రుద్రమదేవి అనాధ వృద్ధాశ్రమానికి శంకుస్థాపన
శ్రీ డా॥వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు
ముఖ్యమంత్రి
సభావేదిక : వృద్ధాశ్రమ స్థలం, పసరమడ్ల దగ్గర, సిద్దిపేటరోడ్డు, జనగామ.
ఆహ్వానించువారు :
జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ
శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు
భారీమధ్యతరహా నీటి పారుదలశాఖా మంత్రి

ప్రజాశక్తి.

వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలో 50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సెల్‌వన్ సర్వీసును మంత్రి ప్రార[illegible]రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు సెల్‌వన్ సేవలు అందిం[illegible]దుకు కృషి చేయాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే ప్రజల ఆకాంక్ష, ఆశయాలకు అనుగుణంగా అందించనప్పుడే ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుందన్నారు. పోటీతత్వం, ఏర్పడదం ఎంపి డి. రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు పనిచేసినప్పుడే వారికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. వ్యవస్థలో అవినీతి విలయతాండవం చేస్తుందని దానిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ కెకె ఠాకూర్ మాట్లాడుతూ గ్రామ గ్రామానికి కమ్యూనికేషన్స్ అందించేందుకు ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ డిప్యూటి జనరల్ మేనేజర్ ఎ. గంగాధం; వెంకట్రావు, ఎస్‌డిఇ ఎంఎస్ రాయ్, డిఇ సమ్మన్, ఆర్‌డిఓ కె. దామోదర్ రెడ్డి, ఎంపిపి గుడిపుడి మంజుల నవీన్, జడ్‌పిటిసి బంది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రావు, యుగేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఒ. అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిపిఒ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న తొర్రూరు మండలం ఫత్తెపురం గ్రామ కార్యదర్శి స్వామి దాస్ కుటుంబాన్ని ఆర్‌డిఒ కె. దామోదర్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం స్వామిదాస్ స్వగ్రామమైన నెల్లికుదురు మండలం శ్రీరాంగిరి గ్రామంలో ఆర్‌డిఒ ఆయన భార్య, పిల్లలను పరామర్శించి, ఆయన కుటుంబ పరిస్థితులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ స్వామిదాస్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాలను త్వరలోనే అందే విధంగా చర్య తీసుకుంటామన్నారు. ఆర్‌డిఒ వెంట మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చిన్న మొత్తాల పొదుపుకు చిల్లులు...

## లక్షల రూపాయల ప్రభుత్వాదాయానికి గండి

(ప్రజాశక్తి విలేకరి-తొర్రూరు)

ఇటీవల వాణిజ్య బ్యాంకులలో వడ్డీరేట్లు ఘననీయంగా పడిపోవటంతో డిపాజిట్‌దారులు బ్యాంకులలో డిపాజిట్ చేయడం ఇష్టంలేక కాస్తో, కూస్తో పోస్టల్ శాఖలోని చిన్నమొత్తాల పొదుపు సంస్థలో వడ్డీ రేట్లు ఎక్కువ ఉండటంతో ప్రజలు మొగ్గుచూపుతున్నారు. దీనికి పలు ప్రైవేట్ బ్యాంకులు దివాళ తీస్తుండటం మరో కారణంగా చెప్పుకోవచ్చు. దీంతో ప్రజలు పోస్టాఫీసుల్లో డిపాజిట్ చేసేందుకు ఇష్టపడుతున్నారు. గడిచిన 3 సంవత్సరాల్లో బ్యాంకులలో వడ్డీ రేట్లను రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు తగ్గించడంతో డబ్బును పొదుపు చేయడంలో ప్రజలు చిన్నమొత్తాల సంస్థను ఆశ్రయిస్తుండగా ఇదే అదునుగా సంబంధిత పోస్టల్ కార్యాలయాల్లో నేరుగా వచ్చి పొదుపు చేసినా ఈ డిపాజిట్లను పోస్టు మాస్టర్లు ఏజెంట్ల ద్వారా పొదుపు చేసినట్లుగా చూపిస్తూ తద్వారా వచ్చే కమీషన్లు తామే తీసుకుంటూ ప్రభుత్వాదాయానికి గండికొడుతున్నారు. చిన్నమొత్తల పొందుపు సంస్థలో కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకై ప్రభుత్వం ఏజెంట్లను నియమించి వారు చేయించే డిపాజిట్లలో ప్రతి 100 రూపాయల డిపాజిట్‌పై 2 శాతం కమీషన్ ఇస్తుంటారు. డిపాజిట్ చేసిన తక్షణమే 1 శాతం అంటే ఒక రూపాయి కమీషన్ ఇచ్చి తిరిగి ఒక సంవత్సరం తరువాత ఇన్సెంటీవ్‌గా మరో రూపాయి ఇస్తారు. ఈ క్రమంలో ఏజెట్లు తమ తమ లక్ష్య సాధనకు డిపాజిట్లు చేయిస్తుంటారు. నేరుగా పోస్టల్ కార్యాలయాలకు వచ్చి డిపాజిట్ చేసే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇలాంటి డిపాజిట్ దారులను ఏజెంటు ద్వారా డిపాజిట్ చేయించినట్లుగా చిత్రీకరిస్తూ ఆ డిపాజిట్లపై వచ్చే కమీషన్లు పోస్టు మాస్టర్లు స్వాహా చేస్తున్నారు. ఈ విషయంలో ఆయా పోస్టు మాస్టర్లతో ఏజెంట్లకు నిత్యం సంబంధాలు ఉండటంతో ఏజెంట్లు సైతం పోస్టు మాస్టర్లను ఏమి అనలేక నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. నేరుగా వచ్చే డిపాజిట్లను కార్యాలయం తరపున డిపాజిట్ చేసినట్లయితే వారికి ఏమి మిగలదు. ఈ నేపథ్యంలో ఏజెంట్లను అడ్డుపెట్టుకొని జిల్లాలో లక్షల రూపాయల ప్రభుత్వాదాయాన్ని స్వాహా చేస్తున్నారు. ఈ విషయాలన్నీ సంబంధిత ఉన్నతాధికారులకు తెలిసినా తెలియనట్లుగానే వ్యవహరించడం గమనార్హం. గడిచిన ఐదు, ఆరు సంవత్సరాలుగా డిపాజిట్ల సేకరణకై ప్రభుత్వం డిపాజిట్ దారుకు ప్రోత్సహకంగా బహుమతులు ప్రకటించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రచారం నిర్వహించడం వల్ల ప్రభుత్వ లక్ష్యాలను మించి కుప్పలు, తెప్పలుగా డిపాజిట్లు వస్తున్నాయి. అయినా ఎక్కువ శాతం నేరుగా వచ్చినా ఏజెంట్ల ద్వారా డిపాజిట్లు నమోదవుతున్నట్లు చూపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విచారణ నిర్వహించి నేరుగా వచ్చే డిపాజిట్లను కార్యాలయాల ద్వారా వచ్చినట్లుగా చూపించి ప్రభుత్వాదాయాన్ని కాపాడే ప్రయత్నం చేయాలని పలువురు కోరుతున్నారు.

**కురవిలో...** స్టేషన్ గుండ్రాతిమడుగు పోలియో కంద్రం, అంగన్ వాడి సెంటర్లలో 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో పి. సత్యనారాయణ, సిహె[illegible]మ్మ, బి. రవీందర్, కె. గోపాల్, జి. సుశీల తదితరులు పాల్గొన్నారు.

**మరిపెడలో...** ఉగ్గంపల్లి గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డిఎస్ రెడ్యానాయక్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని పలు పోలియో కేంద్రాలు, బస్టాండ్ సెంటర్లలో పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి ఆధ్వర్యంలో పిల్లలకు చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి : ఎంపి

(ప్రజాశక్తి విలేకరి-నర్సింహులపేట)

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన తండాలను అభివృద్ధి పర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజిని కేటాయించనున్నట్లు ఎంపి రవీంద్ర నాయక్ అన్నారు. ఆదివారం దంతాలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తండాలకు తాగు నీరు, పాఠశాల భవనాలకు ఎంపి నిధులను కేటాయించనున్నట్లు చెప్పారు. అలాగే సంక్షేమ పథకాల అమలులో గిరిజనులను చిన్నచూపు చూడవద్దని నిజమైన లబ్ధిదారులకు అందచేయటంలో కార్యకర్తలు నాయకులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. గిరిజన తండాలలో పాఠశాలల అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకొని నిరక్షరాస్యత నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా అందరు సహకరించాలన్నారు. జనాబా పెరుగుదల వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నందున కుటుంబ నియంత్రణ పాటించాలని కోరారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు స్వయం ఉపాధి పథకాలు ప్రవేశ పెడుతున్నామని, వాటిలో భాగంగా రాజీవ్ యువశక్తి వంటి కార్యక్రమాలను అమలులోకి తీసుకొచ్చామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని వ్యాధులకు చికిత్స అందేవిధంగా చూడాలన్నారు. ఎయిడ్స్, కుష్ఠు, టిబి, వంటి భయంకర వ్యాధులు ప్రబల కుండా గ్రామాలలో ప్రచారం చేయాలని ఆరోగ్య కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెమ్మది సోమలక్ష్మి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరా రెడ్డి, డాక్టర్ హరిష్ రాజ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైలులో వృద్ధురాలి మృత దేహం

(ప్రజాశక్తి విలేకరి-డోర్నకల్)

విజయవాడ నుండి డోర్నకల్‌కు వస్తున్న పుష్‌పుల్ రైల్లో ఆదివారం ఓ వృద్ధురాలి మృత దేహం లభ్యమైనట్లు జిఆర్‌పి పోలీసులు తెలిపారు. జిఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ పిచ్చయ్య కథనం ప్రకారం సాయంత్రం స్టేషన్‌లో ఆగిన పుష్‌పుల్ రైల్లో ఓ వృద్ధురాలి శవం ఉందని స్టేషన్ సూపరింటెండెంట్ అందించిన సమాచారం మేరకు రైల్లోకి వెళ్ళి చూడగా సుమారు 68 సంవత్సరాల గుర్తుతెలియని వృద్ధురాలు మృతిచెంది ఉందని తెలిపారు. ఆ వృద్ధురాలు ఆకలి, దప్పికలతో మృతిచెందినట్లు భావిస్తున్నామని, కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

వరంగల్

ప్రజాశక్తి

8 పేజీలు

మంగళవారం 23-11-2004




అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్లేకార్డును ప్రదర్శిస్తున్న గిరిజన మహిళ

జనగామలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోమవారం నిర్వహించిన పర్యటన శంఖుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకే పరిమితమైంది. ఎంతో ఆశతో అభివృద్ధి పనుల హామీలకోసం ఎదురు చూసిన నియోజకవర్గ ప్రజలకు నిరాశే మిగిలింది. మంత్రులు సైతం సమస్యలపై వినతి పత్రాలు సమర్పించినా వైఎస్ స్పందించకపోవడం విశేషం.

# సిఎం టూర్...

## శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

# నిరాశే..నిస్పృహలే



పసరమండ్లలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న వైఎస్, వేదికపై మంత్రులు



శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి

(ప్రజాశక్తి ప్రతినిధి - వరంగల్)

దుర్భిక్ష ప్రాంతమైన జనగామకు రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వస్తున్నట్లు తెలిసి ఈ ప్రాంత వాసులు ఎన్నో ఆశలు పెంచుకోగా, తీరా ముఖ్యమంత్రి ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి హామినివ్వకపోవడంతో ఈ ప్రాంత వాసుల్లో నిరాశ, నిస్పృహలు వ్యక్తమయ్యాయి. సోమవారం ముఖ్యమంత్రి జనగామ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం బహిరంగసభలో మాట్లాడుతూ జనగామ, చేర్యాల ప్రాంత సమస్యలను ప్రస్తావించకపోవడంతో స్థానికుల్లో తీవ్ర నిరసన వ్యక్తమైంది. గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా జనగామ, చేర్యాల నియోజకవర్గాల్లోని గ్రామాలకు సాగునీరు ...ర్‌రెడ్డి, హన్మకొండ ఎంపి బి. వినోద్‌కుమార్, సిపిఎం జనగామ డివిజన్ కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి వేర్వేరుగా ముఖ్యమంత్రికి వినతిపత్రాలను అందించినా, ఆ సమస్యలను ముఖ్యమంత్రి ప్రస్తావించలేదు. గోదావరి ఎత్తిపోతల పథకం మొదటి దశ నిర్మాణం స్టేషన్‌ఘన్‌పూర్ వరకే

(తరువాయి 3లో)



ఎంఆర్‌పిఎస్ నాయకులతో మాట్లాడుతున్న సి.ఎం. వైఎస్



సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న సిఎం



సభలో ప్రసంగిస్తున్న పొన్నాల



వై.ఎస్.తో మంతనాలు జరుపుతున్న హన్మకొండ ఎం.పి. వినోద్‌కుమార్



మంత్రులతో ఎంపి వినోద్, ఎమ్మెల్యే కొమ్మూరి మాటా మంతి



మంత్రులు రెడ్యానాయక్, విజయరామారావులతో చిరునవ్వులు చిందిస్తున్న సిఎం




అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న సి.ఎం., మంత్రి పొన్నాల, కలెక్టర్ శివశంకర్



వేదికపై సిఎంతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే సారయ్య




హెలికాప్టర్‌నుండి దిగుతున్న ముఖ్యమంత్రి వైఎస్








# ముఖ్యమంత్రి సభ హైలైట్స్

(ప్రభాతవార్త-చేర్యాల/జనగామ టౌన్)

- గంట ఆలస్యంగా ముఖ్యమంత్రి సరిగ్గా సాయంత్రం 4-15కు జనగామకు చేరుకున్నారు
- మినీ స్టేడియం, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణంపనులకు, ఎల్లంల రోడ్డు నిర్మాణం పనులకు, ఎన్ఎస్ఎస్ భవన నిర్మాణం పనులకు కలిపి ఒకే దగ్గర శంకుస్థాపన చేశారు. దీంతో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎంపిలు, నాయకులు, మీడియా ప్రతినిధులు నాలుగు దిక్కులు తిరగాల్సి వచ్చింది.
- అక్కడి నుండి తిరుగుముఖం పడుతుండగా ఎబివిపి, ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని నిరసన ప్రదర్శన చేశారు.
- అక్కడ నుండి వెళ్ళిన సిఎం కాన్వాయి నేరుగా గురుకుల పాఠశాల వద్ద నిర్మించిన సబ్‌స్టేషన్‌కు 4-25నిమిషాలకు ప్రారంభించారు. అక్కడే చంపక్‌హిల్స్ వద్ద నిర్మించే సబ్‌స్టేషన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు
- అక్కడి నుండి నేరుగా దాదాపు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న జనగామ సిద్దిపేట రహదారి పక్కన మండలంలోని పసరమడ్ల గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక వద్దకు బుల్లెట్‌ప్రూఫ్ కారులో చేరుకున్నారు.
- అంతకు ముందు 10నిమిషాలముందు సిఎం వచ్చిన హెలిక్యాప్టర్ కనిపించడంతో ప్రాంగణంలో కలకలం రేగింది.
- తాగు నీటి కోసం మహిళలు, మహిళా కానిస్టేబుళ్ళు ఇబ్బందులు పడ్డారు.
- బండనాగారం గ్రామానికి చెందిన పెసరు కనకయ్య అనే వికలాంగుడు ముఖ్యమంత్రిని కలిసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.
- సభాప్రాంగణంలో కూర్చున్న సేవాదళ్ కార్యకర్తలను ములుగు ఎఎస్‌పి రాజేష్ కుమార్ అక్కడి నుండి పంపించారు.
- చెట్లపై కొంత మంది ఎక్కి సిఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు
- ప్రెస్ గ్యాలరీలోకి ఇతరులు రావడంతో విలేకరులు మాత్రమే అక్కడ కూర్చోవాలని వేరే వారు ఉంటే వెళ్ళిపోవాలని నిర్వాహకులు పలుమార్లు విజ్ఞప్తి చేశారు.
- సిఎం ప్రసంగిస్తున్న సమయంలో హెలికాప్టర్ పైలెట్, కో-పైలెట్ టిఫిన్ చేస్తూ కనిపించారు
- సిఎం మాట్లాడేందుకు సిద్ధమవుతుండగా వేదిక ఎడమ వైపు ఉన్న కొంత మంది అల్లరి చేస్తుండగా సైలెన్స్ ప్లీజ్ అంటూ వారిని కోరారు
- సిఎం ప్రసంగిస్తుండగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అడ్డుతగలగా వారిని వేదికపైకి పిలిపించుకొని సమస్య పరిష్కారానికి తమ వంతు సహకారం ఇస్తామని హామీ ఇచ్చి ఇక..పో , ఇక..పో అంటూ సాగనంపారు
- సభ ముగిసిన సమయంలో ఓ వ్యక్తి తన వ్యక్తిగత సమస్యను ఎవరు పట్టించుకోవడం లేదంటూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.
- సిఎం సభకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ట్రాన్స్‌కో సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు
- ముందు జాగ్రత్తచర్యగా సభా వేదిక సమీపంలో ఫైర్ ఇంజన్‌ను సిద్ధంగా ఉంచారు.
- పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు
- సిఎం ప్రసంగిస్తున్న సమయంలో వేదిక సమీపంలో ఉన్న మహిళలు విద్యుత్ బిల్లుల పెంపును నిరసిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు





అన్నీ...

(వ



లబ్ధి



దేవాదుల (ప్ర





## న్నా.. మళ్ళీ వచ్చినప్పుడు ఈ వరాలు కురిపించాలి...

(ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కొండా సురేఖ)



సభలో ప్రసంగిస్తున్న డిసిసి అధ్యక్షుడు గండ్ర



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న సిఎం రాజశేఖర్‌రెడ్డి



ముఖ్యమంత్రి వైఎస్‌తో ముచ్చటిస్తున్న ఎం.పి. రవీంద్రనాయక్



దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్న ఆందోళనకారులు



నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాలను అదుపు చేస్తున్న ఎస్పీ





# జనగామ డివిజన్

■ జనగామ ■ పాలకుర్తి ■ రఘునాథపల్లి ■ దేవరుప్పుల ■ లింగాలఘణపురం ■ నర్మెట

## ప్రొటోకాల్‌పై దద్దరిల్లిన


### టిడిపితో కాంగ్రెస్, టిఆర్ఎస్ సభ్యుల

పాలకుర్తి, నవంబర్ 22 (ప్రభాత వార్త): ప్రొటోకాల్‌పై పాలకుర్తి మండల సర్వసభ్య సమావేశం దద్దరిల్లింది. సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపిపి కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపి దరావత్ రవీంద్రనాయక్, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ దుగ్యాల శ్రీనివాస్‌రావులు పాల్గొన్నారు. సభ జరుగుతుండగా ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.ఎస్. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించాలని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావును దృష్టిలో పెట్టుకొని కోరగా అందుకు రాఘవరావు ససేమిరా తనను ఆహ్వానించిన మేరకు వేదికపై కూర్చుని సభ మధ్యలో వెళ్ళమనడం సమంజసం కాదని ఆయన అన్నారు. దీంతో సభలో కూర్చున్న ఎమ్మెల్యే స్పందిస్తూ నామినేటెడ్ పదవులు అలంకరించిన వారు ఎక్కడ కూర్చోవాలి అని ఎంపిడిఓను ప్రశ్నించగా, ప్రొటోకాల్ పాటించాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేదికపై నుండి వెళ్ళి సభ్యుల స్థానంలో కూర్చోవాలని కోరినప్పటికీ అలాగే ఉండిపోవడంతో ఎమ్మెల్యే ఎంపిడిఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రొటోకాల్‌ను సక్రమంగా పాటించాలని, లేకపోతే ఎంపితోపాటు తాను కూడా సభను బహిష్కరిస్తానని చెప్పారు. పాలకుర్తి గ్రామ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం ఇంకా ఉందని అధికారులు టిడిపి పార్టీకే పని చేస్తున్నారని, ఇది ప్రజా ప్రభుత్వం అన్న విషయాన్ని మర్చిపోతున్నారని అన్నారు. దీంతో టిడిపికి చెందిన పాలకుర్తి జెడ్‌పిటిసి పార్వతి, వైఎస్ ఎంపిపి జనార్థన్, వల్మిడి, రాఘవాపురం, గూడూరుకు చెందిన ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కాంగ్రెస్, టిఆర్ఎస్‌కు చెందిన సభ్యుల మధ్య కొంతసేపటి వరకు వాగ్వివాదం చెలరేగింది. ప్రభుత్వం నుండి



మండల సభలో ప్రొటోకాల్‌పై ఎమ్మెల్యేతో వాగ్వివాదానికి దిగిన టీడీపి సభ్యులు

వచ్చిన సంక్షేమ పథకాలు అధికారులు ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పాలకుర్తి సర్పంచ్, ముత్తారం సర్పంచ్ భూమ రంగయ్య, మాజీ ఎంపిపి వర్రె ఎల్లయ్య, వల్మిడి సర్పంచ్ సైదులు ఆరోపించారు. వ్యవసాయ శాఖకు వచ్చిన సీడ్స్ మందులను పెద్ద రైతులకే ఇచ్చారని, చిన్న సన్నకారు రైతులకు విత్తనాలు కాని, మందులు అం దించడంలో వ్యవసాయశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందిదని



తెలుగు దేశం ధర్నాను విరమింపజేస్తున్న పోలీసులు

## టిడిపి నాయకుల ధర్నా, రాస్తారోకో

దేవరుప్పుల, నవంబర్ 22 (ప్రభాతవార్త): పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ దేవరుప్పుల తెలుగుదేశం మండల శాఖ సోమవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. జనగామ - సూర్యాపేట రహదారి దేవరుప్పుల బస్టాండ్ ...

... మ్యాట్లాడుతూ ఆరు నెలల్లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన బట్టబ్కయలు అయిందని విమర్శించారు. ఉచిత విద్యుత్ గారడితో నిత్యావసర సరకుల ధరలు పెంచి ప్రజల జీవనాన్ని దుర్భరం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిలుపురం సోమయ్య, గొడిశాల ...

## పాల కేంద్రం ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం

ముత్తారం (పాలకుర్తి) నవంబర్ 22 (ప్రభాతవార్త): పాలకుర్తి మండలం ముత్తారం పాల కేంద్ర కమిటీకి జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్‌కే విజయం దక్కింది. ముత్తారం పాల కేంద్రం కమిటీలో మొత్తం 34 మంది సభ్యులకు ఓటుహక్కు ఉంది. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పాల కేంద్రం ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. టిఆర్ఎస్ పార్టీ నుండి కల్వాల సోంరెడ్డి పోటీ చేయగా 24 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన వారికి 2 ఓట్లు వచ్చాయి. దీంతో సోంరెడ్డిని అధికారులు అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అదేవిధంగా కమిటీ డైరెక్టర్లుగా టిఆర్ఎస్ ప్యానల్ కే దక్కింది. కర్రె రాములు వెంకన్న, బిక్షపతి, ఆంజనేయులు, ఉపేందర్‌రెడ్డి, మోహన్‌లు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

## ముఖ్యమంత్రి సభకు వేలాదిగా తరలిన జనం

బచ్చన్నపేట, నవంబర్ 22 (ప్రభాతవార్త): జనగామలో సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, బహిరంగ సభకు బచ్చన్నపేట మండల నుండి వేలాది జనం తరలివచ్చారు. ఇందులో పెద్ద మొత్తంలో మహిళలు ఉండడం విశేషం. సభకు ప్రజలను తరలించేందుకు మండల కాంగ్రెస్ నాయకులు గత రెండు రోజుల నుండి ఏర్పాట్లు చేస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. బచ్చన్నపేట మీదుగా చేర్యాల మండలం నుండి వందలాది వాహనాలు పెద్ద ఎత్తున నినాధాలు చేసుకుంటూ భారీ ర్యాలీగా తరలివస్తుండగా అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. ఏది ఏమైనా నాయకులు అనుకున్నదాని కంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలను తరలించడంతో ఆనందం వ్యక్తం చేశారు.

## పాల కేంద్రం అధ్యక్షుడిగా వెంకట్రాంరెడ్డి

# కెసిఆర్‌ను విమర్శించే హక్కు రేవూరికి లేదు : ఎంపి

పాలకుర్తి, నవంబర్ 22 (ప్రభాతవార్త): ప్రత్యేక తెలంగాణ సాధనే ధ్యేయంగా పని చేస్తున్న చంద్రశేఖర్‌రావును విమర్శించే స్థాయి రేవూరి ప్రకాశ్‌రెడ్డికి లేదని వరంగల్ ఎంపి రవీంద్ర నాయక్ అన్నారు. సోమవారం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి చెందిన కొంత మంది ద్రోహులు తెలంగాణ సాధనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.

# ...మండల సభ

## ...వాగ్వివాదం

...వారు విమర్శించారు. దీంతో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాఘవరావు జోక్యం చేసుకొని మాట్లాడుతూ ఇప్పటి ప్రభుత్వ విధానాలే సక్రమంగా లేవని విమర్శలు చేయడంతో గొడవ ప్రొటోకాల్‌పై మళ్ళింది.

వల్మిడి సర్పంచ్ సైదులు మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు సభలో మాట్లాడరాదని ప్రశ్నించడంతో ఆ గొడవ తిరిగి మొదటికి వచ్చింది. గతంలో ఇదే విషయం చర్చ జరిగిందని, ప్రస్తుతం ప్రొటోకాల్‌ను తు.చ. తప్పక పాటించాలని ఆయన కోరడం దీంతో ఎమ్మెల్యేతోపాటు ఎంపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ సభ్యులు కలిసి ఎంపిపి చాంబర్‌కు వెళ్ళారు. ఎంపిడిఓ ప్రొటోకాల్‌ను పాటిస్తామని, అవసరమైతే పోలీసు బలగాలతో మార్కెట్ కమిటీ చైర్మన్‌ను వేదికపై నుండి దింపివేస్తామని చెప్పడంతో అందుకు వారు కొంత సమయం పాటించారు. ఎట్టకేలకు రాఘవరావు వేదికపై నుండి సభ్యుల స్థానంలో కూర్చోవడంతో ప్రొటోకాల్ సమస్య పరిష్కారమయింది. అంతకుముందు జరిగిన సభలో ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్‌పై సంతకం చేశారని దీంతో రైతులకు 12వేల కోట్ల బకాయిలు మాఫీ అయ్యాయని అన్నారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తే కొంత మంది అధికారులు తప్పుడు నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని అన్నారు. మండలంలోని రైతులకు, ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు మెరుగైన సేవలు అందించక పోతే సిఎండి ఆఫీసు ముందు ధర్నా చేయాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఇఓ మురళీధర్‌రావు, ఎమ్మార్వో ఆర్‌టి చవాన్, జడ్‌పిటిసి పార్వతి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు

# రైతు కుటుంబాలకు చెక్కుల పంపిణీ

పాలకుర్తి, నవంబర్ 22 (ప్రభాత వార్త): ఇటీవల పాలకుర్తి మండలంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ. 12 లక్షల చెక్కులను వరంగల్ ఎంపి రవీంద్ర నాయక్, ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాస్‌రావులు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం స్పందించి ప్రకటించిన ప్యాకేజీలో భాగంగా 8 మందికి రూ.12 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆర్‌బి. చవాన్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపిపి వర్రె ఎల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# 23 రాజీవ్ యువశక్తి యూనిట్లు మంజూరు

పాలకుర్తి, నవంబర్ 22 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువశక్తి పథకం కింద మండలానికి 23 యూనిట్లు మంజూరైన ట్లు ఎంపిపి కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, ఐటిడిఆర్‌డి కేశవరావులు సోమవారం తె...

# జిల్లా అ...

జనగామ, నవంబర్ 22 (ప్ర...
వార్త) : జిల్లా అభివృద్ధికి, హరి...
గిరిజన సంక్షేమానికి ముఖ్య...
వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి అన్ని వి...
కృషి చేయాలని జిల్లాకు చెందిన...
త్రులు, ఎం.పిలు కోరారు. ...
వారం జనగామలో జరిగిన వ...
మంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి స...
మంత్రులు డి.ఎస్ రెడ్యానాయక్...
జయరామారావు, ఎం.పిలు ...
కుమార్, రవిందర్ నాయక్‌లు వ...
డారు. రెడ్యానాయక్ మాట్లాడుత...
డుగు,బలహీన వర్గాల సంక్షే...
తమ ప్రభుత్వం అహర్నిషలు ...
చేస్తుందని అందుకోసం గత ...
త్వాల కంటే పెద్దఎత్తున నిధు...
చ్చించి పేదలను ఆదుకునే కార్య...
లు చేపట్టిందని అన్నారు. మం...
జయ రామారావు మాట్లాడుతూ...
ంగాణ వెనుకబడి పోతుందని ఈ...
ంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్ర...
శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మ...

# జనగామలో...

# పసరమ...

## వై.ఎస్. కోసం...

జనగామ, నవంబర్ 22 (ప్ర...
వార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై...
రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ప...
లో జనగామ పట్టణానికి మొట్ట...
టి సారిగా విచ్చేసిన సందర్భంగా...
మవారం ఆయనను కలిసి స్వాగ...
పలికేందుకు ఇటు కాంగ్రెస్ నా...
లు, అటు టిఆర్ఎస్ నాయకు...
త్రంగా పోటీ పడ్డారు. మధ్యా...
3.15లకు జనగామకు రావా...
ముఖ్యమంత్రి సరిగ్గా గంట...
లస్యంగా జనగామకు విచ్చేశారు...
సందర్భంగా హెలిప్యాడ్ వద్ద...
ఎస్‌కు స్వాగతం పలికేందుకు ...
భారీ నీటి పారుదల శాఖ మంత్రి...
న్నాల లక్ష్మయ్య, రాష్ట్ర మంత్రి...
రెడ్యానాయక్, విజయ రామా...
ఎం.పిలు వినోద్ కుమార్, రవి...
నాయక్, ఎమ్మెల్యేలు బస్వరాజ్...
య్య, కొండా సురేఖ, పొడెం...
య్య, మందాడి సత్యనారాయ...
డ్డి, దుగ్యాల శ్రీనివాస్ రావు, ...
మ్రరి ప్రతాప్ రెడ్డి, శారారాణిలతో...
డిసిసి అధ్యక్షుడు గండ్ర వెంకట...
ణారెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షుడు ...
జనార్ధన్, కాంగ్రెస్ రాష్ట్ర, ...
స్థాయి నాయకులు కొండా ...
రాజలింగం, దిడిగం బాల...
జంగా రాఘవరెడ్డి, పుల్లా భా...
పద్మావతి, రాజేందర్ రెడ్డి, ప...
ద్మాదేవి, మాధవరెడ్డి, జడ్‌పిటిసి...

# జిల్లా అభివృద్ధికి వై.ఎస్ కృషి చేయాలి

## మంత్రులు, ఎంపీల ఆకాంక్ష

జనగామ, నవంబర్ 22 (ప్రభాత వార్త) : జిల్లా అభివృద్ధికి, హరిజన, గిరిజన సంక్షేమానికి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి అన్ని విధాల కృషి చేయాలని జిల్లాకు చెందిన మంత్రులు, ఎం.పిలు కోరారు. సోమవారం జనగామలో జరిగిన ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సభలో మంత్రులు డి.ఎస్ రెడ్యానాయక్, విజయరామారావు, ఎం.పిలు వినోద్ కుమార్, రవిందర్ నాయక్‌లు మాట్లాడారు. రెడ్యానాయక్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని అందుకోసం గత ప్రభుత్వాల కంటే పెద్దఎత్తున నిధులు వెచ్చించి పేదలను ఆదుకునే కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ తెలంగాణ వెనుకబడి పోతుందని ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మన్మకొండ ఎం.పి వినోద్ కుమార్ మాట్లాడుతూ భూపాల్ పల్లి థర్మల్ పవర్ ప్రాజెక్టు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. వరంగల్ నగరంలో ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు తాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

**కాంగ్రెస్‌లో చేరిన టీఆర్ఎస్ జడ్‌పిటిసి**

చేర్యాల మండల జడ్‌పిటిసి కొమ్ము నర్సింగరావు తన అనుచరులతో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ విషయాన్ని డిసిసి అధ్యక్షుడు గండ్ర వెంకటరమణారెడ్డి ప్రకటించారు. అధికారికంగా అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు జనగామకు వచ్చిన సందర్భంగా సభావేదికపై టీఆర్ఎస్‌కు చెందిన మంత్రి, ఎం.పిలు, ఎమ్మెల్యేలున్న సమయంలోనే టీఆర్ఎస్‌కు కొమ్ము నర్సింగరావు రాజీనామా చేస్తు కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు ప్రకటించడం గమనార్హం.

**సభా మర్యాదలను పాటించని కాంగ్రెస్ : టీఆర్ఎస్ విమర్శ.**

**జనగామ :** ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారికంగా పాల్గొన్న జనగామ సభలో కాంగ్రెస్ సభా మర్యాదలను మంటగలిపిందని టీఆర్ఎస్ తీవ్రంగా విమర్శించింది. సోమవారం ముఖ్యమంత్రి సభ ముగియగానే సభా వేదిక వద్దనే మంత్రి విజయ రామరావు, ఎమ్మెల్యేలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మందాడి సత్యనారాయణ రావు తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీఆర్ఎస్‌తో కలిసి ఉమ్మడి పాలన చేస్తుందని అలాంటి మిత్ర పక్ష పార్టీలోని నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడానికి ఇలాంటి అధికారిక వేదికలను వినియోగించుకోవడం శోచనీయమన్నారు. ఇది ముఖ్యమంత్రి అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో పార్టీలో చేర్చుకోవడమేమిటని వారు ప్రశ్నించారు. వారు రాజకీయంగా ఇతర కార్యక్రమాలు చేర్చుకుంటే తమకు అభ్యంతరం లేదని తమను వేదికపైకి పిలిచి తమ ఎదురుగానే టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం సభా మర్యాద కాదని వారు విమర్శించారు. తాము సభామర్యాద పాటించడం వల్లనే నేడు ప్రశాంతంగా సభ జరిగిందని వారు అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ రాజకీయ అనైతికతకు దర్శనమని అన్నారు. అంతేకాకుండా పులిచింతల విషయాన్ని తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తుంటే పులిచింతల అనుమతులను ఇక్కడ ప్రస్తావించడం సబబు కాదని అన్నారు.



ముఖ్యమంత్రికి జ్ఞాపికను బహూకరిస్తున్న ఐఎన్‌టియుసి అధ్యక్షుడు పురుషోత్తంరా

# జనగామలో ఘన స్వాగతం, పసరమడ్లలో వీడ్కోలు


## వై.ఎస్. కోసం పోటీపడ్డ నేతలు

జనగామ, నవంబర్ 22 (ప్రభాత వార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో జనగామ పట్టణానికి మొట్టమొదటి సారిగా విచ్చేసిన సందర్భంగా సోమవారం ఆయనను కలిసి స్వాగతం పలికేందుకు ఇటు కాంగ్రెస్ నాయకులు, అటు టీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా పోటీ పడ్డారు. మధ్యాహ్నాం 3.15లకు జనగామకు రావాల్సిన ముఖ్యమంత్రి సరిగ్గా గంట ఆలస్యంగా జనగామకు విచ్చేశారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద వైఎస్‌కు స్వాగతం పలికేందుకు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రాష్ట్ర మంత్రులు రెడ్యానాయక్, విజయ రామారావు, ఎం.పిలు వినోద్ కుమార్, రవిందర్ నాయక్, ఎమ్మెల్యేలు బస్వరాజ్ సారయ్య, కొండా సురేఖ, పొడెం వీరయ్య, మందాడి సత్యనారాయణ రెడ్డి, దుగ్యాల శ్రీనివాస్ రావు, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, శారారాణిలతోపాటు డిసిసి అధ్యక్షుడు గండ్ర వెంకటరమణారెడ్డి, టీఆర్ఎస్ అధ్యక్షుడు కోలా జనార్ధన్, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు కొండా మురళి, రాజలింగం, డిడిగం బాలయ్య, జంగా రాఘవరెడ్డి, పుల్లా భాస్కర్, పద్మావతి, రాజేందర్ రెడ్డి, హరి రమాదేవి, మాధవరెడ్డి, జడ్‌పిటిసి ప్రవీన్ రావు, బండా ప్రకాశ్, ఎంపిపి కో... తర జిల్లా అధికారులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. హెలిక్యాప్టర్ వద్దకు ముందుగా విఐపిలను పంపించాలని భావించిన పోలీసులు జనం ఎక్కువ ఉండడంతో ఎక్కువ మందినే అనుమతించారు. ముందుగా జనాన్ని అదుపు చేసేందుకు ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు తీవ్రంగా ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా చేర్యాల ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, ఎస్.పి శ్రీనివాస్ రెడ్డికి వాగ్వివాదం జరిగింది.

**పసరమడ్ల వద్ద వీడ్కోలు**


సుమారు గంట సేపు జనగామ పట్టణంలో అధికారిక కార్యక్రమాలలో పాలు పంచుకున్న ముఖ్యమంత్రి సరిగ్గా 5.15 నిమిషాలకు జనగామ మండలంలోని పసరమడ్ల గ్రామం నుండి హైద్రాబాద్‌కు బయలు దేరారు. 4.15 నిమిషాలకు ముఖ్యమంత్రి జూనియర్ కళాశాల వద్ద హెలిక్యాప్టర్‌లో దిగగా అక్కడ నుండి వాహనాల కాన్వాయ్‌లో పసరమడ్లకు బయలు దేరారు. హెలిక్యాప్టర్ ముఖ్యమంత్రిని జూనియర్ కళశాల వద్ద దించి అక్కడి నుండి నేరుగా పరసమడ్ల వద్ద ఏర్పాటు చేసిన మరో హెలిప్యాడ్‌కు వెళ్ళింది.

ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అధికారిక కార్యక్రమాలన్నీ ముగించుకున్న తర్వాత పసరమడ్ల నుండి హైద్రాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు. ముఖ్యమంత్రి సభ ముగించుకొని వె



సి.ఎం. సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న చేర్యాల జెడ్పీటీసీ నర్సింగరా






వరంగల్

# ప్రజాశక్తి

8 పేజీలు

సోమవారం 22-11-2004


## రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గార్కి స్వాగత సుమాంజలి...



జనగామ ప్రాంతానికి మొట్ట మొదటిసారిగా 'సిఎం' హోదాలో విచ్చేసి 'రుద్రమ వృద్ధ మహిళా అనాధ ఆశ్రమము'నకు శంకుస్థాపన చేయడానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, రుద్రమా అక్కా చెల్లెలందరికి ఇవే మా స్వాగత సుమాంజలి.

మరియు

**రుద్రమాదేవి మ్యాక్స్ సొసైటీ 5వ వార్షికోత్సవం జరుపుకుంటున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము...**

ఇట్లు...

**తరంగిణి మహిళా పొదుపు సంఘం (తరిగొప్పుల ఏరియా)**





పాలక వర్గ సభ్యురాండ్లు :-

1. తూముకుంట్ల రాజమ్మ. 2. కాసులబాద శ్రీమతి. 3. వంగాల నళినిదేవి. 4. తాటకొండ సుధ. 5. కొయ్యేడి సుజాత. 6. ఎదునూరి శారద. 7. ముండావర్ సావిత్రి. 8. కొడకండ్ల స్వప్న. 9. పొండ్యాల శోభ.

సూపర్‌వైజర్లు:-

నీరటి వరలక్ష్మి, ఊట్ల ఉమ.

శ్రీ డా॥వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు
ముఖ్యమంత్రి

**శ్రీ సుంకరి యాదగిరి**
సిఇఓ. రుద్రమా మ్యాక్స్ సొసైటీ,
జనగామ.

**శ్రీ తాళ్ల లక్ష్మణ్,**
కో-ఆర్డినేటర్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు
భారీమధ్యతరహా నీటి పారుదలశాఖా మంత్రి

ప్రజాశక్తి

# ఆంధ్రప్రభ



# వరంగల్

సోమవారం 22 నవంబర్ 2004 — 12 పేజీలు




డా॥ వై.ఎస్.రాజశేఖర రెడ్డి
రాష్ట్ర ముఖ్యమంత్రి



శ్రీ పొన్నాల లక్ష్మయ్య
రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి

## డా॥ వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారికి స్వాగత సుమాంజలి

జనగామ మండలంలోని పసరమడ్ల గ్రామంవద్ద రుద్రమదేవి మహిళ అనాధ వృద్ధ ఆశ్రమానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారికి హృదయ పూర్వక అభివందనలు

**5వ వార్షికోత్సవం జరుపుకుంటున్న రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటి లిమిటెడ్ మా పొదుపు సంఘాల అక్క చెల్లెలకు స్వాగతం**



సుంకరి యాదగిరి
ముఖ్య కార్యనిర్వహణాధికారి, రుద్రమదేవి మాక్స్ మహిళా సొసైటి, జనగామ



తాళ్ళ లక్ష్మణ్
కో ఆర్డినేటర్
రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటి, జనగామ

## సంజీవిని మహిళా పొదుపు సంఘ పాలకవర్గం

నెల్లుట్ల ఏరియా, లింగాల ఘణపురం మండలం

అధ్యక్షురాలు: వరికెల అనిత, కార్యదర్శి: కొయ్యాడ సోమలక్ష్మి కోశాధికారి: మలకపురం ఉమ

పాలకవర్గ మెంబర్లు : ఎర్రయాదమ్మ, ఎం.డి.గౌసియాబేగం, వంగ దేవేంద్ర, కుమ్మరి కుంట్ల రేణుక, ఎనగందుల సిద్ధిలక్ష్మి, తోలుపునూరి స్వరూప, కట్టలక్ష్మి బుత్రెడ్డి కమలమ్మ

బోర్డు డైరెక్టర్లు: కొయ్యాడ అరుణ, కార్యదర్శి : ధారం విజయలక్ష్మి.

సూపర్‌వైజర్లు : అవుల వసంత, సల్లూరి సునీత

ఆంధ్రప్రభ

# ఆంధ్రప్రభ



## వరంగల్

సోమవారం 22 నవంబర్ 2004 | 12 పేజీలు


## డా॥ వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారికి స్వాగత సుమాంజలి



డా॥ వై.ఎస్.రాజశేఖర రెడ్డి
రాష్ట్ర ముఖ్యమంత్రి



శ్రీ పొన్నాల లక్ష్మయ్య
రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి

జనగామ మండలంలోని పసరమడ్ల గ్రామంవద్ద రుద్రమదేవి మహిళ అనాధ వృద్ధ ఆశ్రమానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారికి హృదయ పూర్వక అభివందనలు

**5వ వార్షికోత్సవం జరుపుకుంటున్న రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటి లిమిటెడ్ మా పొదుపు సంఘాల అక్క చెల్లెలకు స్వాగతం**



సుంకరి యాదగిరి
ముఖ్య కార్యనిర్వహణాధికారి,
రుద్రమదేవి మాక్స్ మహిళా
సొసైటీ, జనగామ



తాల్క లక్ష్మణ్
కో ఆర్డినేటర్
రుద్రమదేవి మహిళా మాక్స్
సొసైటీ, జనగామ

## సంజీవినీ మహిళా పొదుపు సంఘ పాలకవర్గం

నెల్లుట్ల ఏరియా, లింగాల ఘణపురం మండలం

అధ్యక్షురాలు: **వరికెల అనిత**, కార్యదర్శి: **కొయ్యాడ సోమలక్ష్మి** కోశాధికారి: **మలకపురం ఉమ**

**పాలకవర్గ మెంబర్లు :** ఎర్రయాదమ్మ, ఎం.డి.గౌసియాబేగం, వంగ దేవేంద్ర, కుమ్మరి కుంట్ల రేణుక, ఎనగందుల సిద్ధిలక్ష్మి, తోలుపునూరి స్వరూప, కట్టలక్ష్మి బుత్రెడ్డి కమలమ్మ

**బోర్డు డైరెక్టర్లు:** కొయ్యాడ అరుణ, **కార్యదర్శి :** ధారం విజయలక్ష్మి.

**సూపర్‌వైజర్లు :** అవుల వసంత, సల్లూరి సునీత

ఆంధ్రప్రభ

దేవులపల్లి పబ్లికేషన్స్

# ప్రజాతంత్ర

తెలంగాణా దినపత్రిక

రూ.

స్వాగతం          సుస్వాగతం

## రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి స్వాగత సుమాంజలి



వైఎస్ రాజశేఖరరెడ్డి
రాష్ట్ర ముఖ్యమంత్రి

జనగామ ప్రాంతానికి మొట్ట మొదటిసారిగా ముఖ్యమంత్రి హోదాలో విచ్చేసి పసరమడ్ల, శామీర్‌పేట వద్ద

**రుద్రమవృద్ధ మహిళా అనాధ ఆశ్రమ భవన నిర్మాణం**

శంకుస్థాపనకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఇవే మా స్వాగత సుమాంజలి. మరియు రుద్రమ దేవి మ్యాక్ సొసైటి ఐదవ వార్షికోత్సవం **జరుపుకుంటున్నామని** తెలుపుటకు సంతోషిస్తున్నాము.



**శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు**
భారీ నీటి పారుదల శాఖ మంత్రి

ఇట్లు
**రుద్రమ దేవి మ్యాక్ సొసైటి,**
గౌతమి మహిళా పొదుపు సంఘం
(నర్మెట్ట మండలం)

### పాలక వర్గ సభ్యులు

1. మేక అరుణ
2. వజ్జపల్లి వసంత
3. గాదరి పద్మ
4. కాసర్ల బాలమ్మ
5. ఎనగందుల రాణి
6. వల్లంపట్ల ఎలిషా
7. బాల్నె గౌరమ్మ
8. జి. రేణుక
9. రామిని వినోద
10. ఎదునూరి వసంత
11. సల్ల ప్రేమలత
12. పందుగ జ్యోతి
13. తమ్మడి రాణి
14. జొన్నగోని ప్రేమలత
15. వంగపల్లి సరోజ
16. బానోతు సుగుణ

సూపర్ వైజర్లు
చల్ల సుజాత,గొల్లూరు సుజాత.



**శ్రీ సుంకరి యాదగిరి గారు**
ముఖ్య కార్య నిర్వహణ అధికారి,
రుద్రమ దేవి మ్యాక్ సొసైటి, జనగామ.



**శ్రీ టి లక్ష్మణ్ గారు**
కో- ఆర్డినేటర్

జాతీయ సామాజిక వార పత్రిక
ఎడిటర్ : కన్న పరశురాములు
సం : 3 ★ 22-11-2004 సోమవారం ★ పేజీలు : 4



# ముఖ్యమంత్రిగారికి స్వాగత సుమాంజలి



ముఖ్యమంత్రి హోదాలో జనగామ ప్రాంతాన్ని మొట్ట మొదటి సారిగా ది. 22-11-2004 రోజున
సందర్శిస్తున్న సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు
**రుద్రమ మహిళ వృద్ధ అనాధ ఆశ్రమానికి శంఖుస్థాపన చేయుటకు విచ్చేయుచున్న**
గౌరవనీయులు **డా॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డి** గారికి,

జనగామ నియోజకవర్గం శాసన సభ్యులు, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామాత్యులు గౌరవ **శ్రీ పొన్నాల లక్ష్మయ్య** గారికి వీరితో పాల్గొంటున్న అతిరథ మహారథ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు స్వాగతాంజలి తెలియజేస్తూ ఇదే రోజున రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటి జరుపుకుంటున్న పంచమ వార్షికోత్సవంలో పాల్గొంటున్న రుద్రమ అక్కా చెల్లెల్లకు, ఆత్మీయ హితైషులందరికి స్వాగత సుమాంజలి.

# రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటి లి., జనగామ.



**టి. లక్ష్మణ్**
కోఆర్డినేటర్

**యం. వెంకటలక్ష్మి**
అధ్యక్షురాలు

**కె. అరుణ**
కార్యదర్శి

**యన్. శాంతమ్మ**
కోశాధికారి

## పాలకవర్గం సభ్యులు :

జి. నిరంజని, ఏ. వనజ, డి. విజయలక్ష్మి, ఎ. విజయ, ఎ. ప్రమీల, ఎ. లక్ష్మి, జి. భారతి, బి. విజయలక్ష్మి, టి. మహేశ్వరి, బి. రాజేశ్వరి, సి.హెచ్. సుగుణమ్మ, ఆర్. లలిత, డి. భాగ్యలక్ష్మి, వి. దుర్గాబాయి

## సిబ్బంది

కె.యల్. రావు, జి. రాము, యస్. వెంకట రమణ, సి.హెచ్. ఆదిలక్ష్మి, పి. కవిత, ఎ. వసంత, బి. ఇందిర, డి. సుజాత, సి.హెచ్. సుజాత, కె. శోభ, డి. కమల, యన్. వరలక్ష్మి, బి. కల్పన, ఆర్. రత్నమాల, ఎ. భాగ్యలక్ష్మి, ఎ. జ్యోతి, జి. సుజాత, యస్. సునీత, వి. ఉమ, యస్. గీత, జి. స్వర్ణలత, యన్. పద్మ, వి. భరత్, డి. వీరయ్య, యన్. భాగ్యమ్మ, చోటేమియా.



**సుంకరి యాదగిరి**
ముఖ్య కార్యనిర్వహణాధికారి

# స్వాగతం - సుస్వాగతం



మహిళా సాధికారతకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ డా॥ **వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి** గారు,
నిరంతరం మా వెన్నంటే ఉండి మాకు ప్రోత్సాహం అందిస్తున్న మంత్రివర్యులు
శ్రీ **పొన్నాల లక్ష్మయ్య** గారు నేడు జనగామలో రుద్రమదేవి మ్యాక్ సొసైటీ
5వ వార్షికోత్సవం సందర్భంగా రుద్రమదేవి మహిళా వృద్ధ అనాథ ఆశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి
విచ్చేస్తున్న శుభ సందర్భంలో వారికి మరియు అతిథులందరికి, రుద్రమ దేవి మ్యాక్స్ సొసైటీ
సోదరీ మణులందరికి **మా హార్థిక స్వాగత సుమాంజలులు...**

**సభా వేదిక** రుద్రమదేవి అనాథ వృద్ధాశ్రమం, పసరమడ్ల, చంపక్ హిల్స్‌వద్ద.



**సుంకరి యాదగిరి**
ముఖ్యకార్యనిర్వహణాధికారి.

స్వాగతాభివందనాలతో...

**జనజీవన మహిళ పొదుపు సంఘం, వడ్లకొండ ఏరియా.**


**పాలకవర్గ సభ్యులు :** చల్లోజు సక్కమ్మ, చల్లోజు రాణి, పుట్టల పద్మ, విశ్వనాథుల పద్మ, తేజావత్ లక్ష్మి, తొట్టె ఎల్లమ్మ, కీర్తి లక్ష్మినర్సమ్మ, గుర్రం యాదమ్మ, గుర్రం శాంత, బొల్లి మల్లమ్మ, తాళ్ళ యాదమ్మ, నామాల పద్మ, పిడుగు అనిత, లింగాల ఈరమ్మ, మారపాక యాదమ్మ, చిర్ర సుగుణమ్మ, ఎర్రోజు విజయ, రామగిరి లలిత, నోముల స్వరూప, నాగారం రజిత, గోసుల శోభారాణి

**సూపర్ వైజర్లు :** బడికె ఇందిర, భాగ్యలక్ష్మి

**వసుంధర మహిళ పొదుపు సంఘం, వనపర్తి ఏరియా**

**పాలకవర్గ సభ్యులు :** ఆకుల కరుణ, దూసరి సరోజన, వంగ ప్రమీల, చిలుకూరి పద్మ, వంచ స్వరూప, జెనిగల రాజమణి, జోగు మానస, కట్కం జ్యోతి, ఆలేటి యాదమ్మ, కంభంపాటి రేణుక, సల్లూరి పద్మ, బుషిగంపల యశోద, మర్రి స్వప్న, తీపిరెడ్డి విజయ, చౌదరపల్లి భారతమ్మ, ఊదరి వీరమణి,

**సూపర్ వైజర్లు :** ధర్మ కమల, నామాల పద్మ



**తాళ్ళ లక్ష్మణ్**
కో-ఆర్డినేటర్

**శ్రీ డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి**
ముఖ్యమంత్రి

**రుద్రమదేవి మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం. లి.,జనగామ.**



**శ్రీ పొన్నాల లక్ష్మయ్య**
భారి నీటిపారుదల శాఖామాత్యులు

వార్త జనగామ 220488

# ముఖ్యమంత్రి గారికి స్వాగత సుమాంజలి



జనగామ ప్రాంతానికి మొట్ట మొదటిసారిగా సి.ఎం. హోదాలో విచ్చేసి
రుద్రమ వృద్ధ అనాధ ఆశ్రయానికి శంకుస్థాపనకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారికి మరియు రుద్రమదేవి మ్యాక్స్ సొసైటి
అక్కా చెల్లెలందరికి **ఇవే మా స్వాగత సుమాంజలి**
మరియు రుద్రమదేవి మ్యాక్స్ సొసైటి ఐదవ వార్షికోత్సవం జరుపుకుంటున్నామని
తెలుపుటకు సంతోషిస్తున్నాము.



**ఇట్లు: రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటి-జనగామ**
**సంఘమిత్ర మహిళా పొదుపు సంఘం (ఫత్తేషాపూర్ ఏరియా)**

పాలకవర్గ సభ్యులు:
◆ మేకల శ్రీవాణి ◆ గొట్టం నిరంజని ◆ యెంపాల జయ ◆
మేకల వెంకటలక్ష్మి ◆ వంగ లక్ష్మి ◆ మీసాల వెంకట లక్ష్మి ◆
చెరుకు వర్షమ్మ ◆ బిర్రు భూలక్ష్మి ◆ మినుకూరి అరుణ ◆
నామాల లక్ష్మి ◆ దాంగి అనసూర్య ◆ శాగ ఆలీమా ◆ ఎదునూరి
వనజ ◆ పెద్దోల పుష్ప ◆ కర్ల పద్మ ◆ అకూర్ సత్తమ్మ ◆
తూముకుంట్ల ఉమాదేవి ◆ చెరుకు సువర్ణ

-: సూపర్‌వైజర్స్ :-
**అను రెడ్డి ఉష - ఎర్ర జ్యోతి**



**సుంకరి యాదగిరి**
ముఖ్య కార్య నిర్వహణాధికారి
రుద్రమదేవి మహిళ మ్యాక్స్ సొసైటి జనగామ



**తల్కా లక్ష్మణ్**
కో-ఆర్డినేటర్
రుద్రమదేవి మహిళ మ్యాక్స్ సొసైటి

**డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు**
రాష్ట్ర ముఖ్యమంత్రి

**శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు**
భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మాత్యులు

# రుద్రమాదేవి మహిళా మ్యాక్స్ సొసైటి-జనగామ

ఆంధ్రభూమి
వరంగల్
మంగళవారం 23 నవంబర్ 2004 12 పేజీలు




...సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్...సభకు హాజరైన జనసందోహం


...తం...... సుస్వాగతం....

# స్వాగతసుమాంజలి

వరంగల్ జిల్లా జనగామ మండలం పసరమడ్ల గ్రామ సమీపంలో
నూతనంగా నిర్మించనున్న
రుద్రమ మహిళా వృద్ధ అనాధ ఆశ్రమ భూమి పూజ
మరియు
5వ వార్షికోత్సవ మహాసభలో పాల్గొనడానికి విచ్చేయుచున్న
రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్.రాజశేఖర్ రెడ్డి గారికి,
రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారికి


...వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి


శ్రీ పొన్నాల లక్ష్మయ్య
రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి

స్వాగతం... సుస్వాగతం...


...లం : పసరమడ్ల సమయం : మ॥ 3 గంటలు దివి : 22-11-2004



...సుంకరి యాదగిరి గారు
...ఖ్య కార్యనిర్వహణాధికారి
...దేవి మ్యాక్స్ సొసైటీ, జనగామ

ఆహ్వానించు వారు
రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ, జనగామ
సాహితీ మహిళా పొదుపు సంఘం,
జనగామ ఏరియా


శ్రీ తాల్క లక్ష్మణ్ గారు
కో ఆర్డినేటర్
రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ జనగామ

...కవర్గ సభ్యులు : రాణెమ్మ, బి.సుజాత, ఆర్.యశోధ, వై.జయమ్మ పి.సునిత, జి.విజయ, బి.రాజేశ్వరి, ఎన్.స్వరూపరాణి, ...సుధారాణి, ఎల్.విజయ, బి.యాదలక్ష్మి, మేఘమాల, పి.ప్రమీల, జి. విజయ, సూపర్‌వైజర్లు: పోగుల కవిత, సంపత్ గీత.



వరంగల్

# ప్రజాశక్తి

8 పేజీలు

గురువారం 4-11-2004


గురువారం 4-11-2004

## మహిళా చైతన్యంతో రుద్రమాదేవి ముందంజ

(ప్రజాశక్తి విలేకరి - జనగామ)


మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యపరిచే ఉద్దేశ్యంతో బలహీన వర్గాల సేవా సంస్థ ఆధ్వర్యంలో 1994 సంవత్సరంలో రుద్రమాదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ జనగామను ప్రారంభించామని సంఘం సిఇఒ సుంకరి యాదగిరి తెలిపారు. బుధవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ జనగామ మండలంలోని పెద్దరాంచర్ల గ్రామంలో ప్రారంభమై నేడు 70 గ్రామాలకు విస్తరించి 12,267 మంది సభ్యులతో నడుస్తుందని తెలిపారు. 1998 సంవత్సరంలో రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీగా ప్రభుత్వం గుర్తింపు పొంది అంచెలంచెలుగా ఎదుగుతుందని వివరించారు. ప్రస్తుతం 3 కోట్ల 50 లక్షల రూపాయల లావాదేవీలతో సంఘం పని చేస్తుందని వివరించారు. కాకతీయ గ్రామీణ బ్యాంక్ సహకారంతో సభ్యులకు వ్యవసాయ, వ్యాపార లోన్లు ఇస్తున్నట్లు తెలిపారు. 1996 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు సమాన హక్కు, మహిళా దినోత్సవం లాంటి నిర్వహిస్తున్నామన్నారు. 17 మంది బోర్డు డైరెక్టర్లు, 26 మంది ఫీల్డ్ వర్క్ సభ్యులతో నిత్యం పొదుపు కార్యక్రమాలతో గ్రామీణ మహిళలకు తోడ్పాటు అందించి ఆర్థికంగా నిలదొక్కుకునటకు దోహదపడుతున్నామన్నారు. డిఆర్‌డిఎ వారి ఆర్థిక సహకారంతో సభ్యులకు పాడి గేదెలు అందించామన్నారు. 'ఒక్కరికి అందరం-అందరికి ఒక్కరం' అనే సూత్రంతో టైమ్ పాటిస్తూ.. పని చేస్తున్నామన్నారు. దిక్కులేని అనాథ వృద్ధులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో వృద్ధాశ్రయం భవన నిర్మాణ కొరకు సంస్థ ఆధ్వర్యంలో స్థలం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

## సిఎం పర్యటన వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


(ప్రజాశక్తి విలేకరి - జనగామ)

రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఈ నెల 6న జనగామలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తరువాత మొదటిసారిగా జనగామకు వస్తున్నారన్నారు. నవంబర్ 6న మినిస్టేడియం, స్ట్రీట్‌లైట్స్, బాలికల జూనియర్ కళాశాల, రుద్రమాదేవి, వృద్ధ ఆశ్రయమం, మైనార్టీ షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. పసరమడ్ల సమీపంలో నిర్వహించే బహిరంగసభకు నియోజకవర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాందయాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, కాగితాపురం హహేందర్‌రెడ్డి, కార్యదర్శి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మపురి శ్రీనివాస్, మంద రమేష్, జక్కుల వేణుగోయాదవ్, కరుణాకర్‌రెడ్డి, మజారొద్దీన్, జిల్లెల మల్లేశం పాల్గొన్నారు. రైతులకు అండ-రాజశేఖరన్న అన్న వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# వరంగల్ ఆంధ్రజ్యోతి



1 నవంబర్ 2004 సోమవారం 20 పేజీలు

## వైఎస్ జనగామ పర్యటన

# 70 నిమిషాలే..

జనగామ, అక్టోబర్ 31 (ఆన్‌లైన్): రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నవంబర్ 6వ తేదీన జనగామలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి పొన్నాల లక్ష్మయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన పర్యటనలో భాగంగా జనగామలో ఒక గంట పదినిముషాల పాటు ఉంటారని తెలిపారు. రుద్రమదేవి వృద్ధాశ్రమం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతోపాటు మిగతా 16లో

## వైఎస్ జనగామ పర్యటన....

(1వ పేజీ తరువాయి)

ధర్మకంచలో నిర్మించే మినీస్టేడియంకు శంకుస్థాపన చేస్తారని, అలాగే కళాశాల నిర్మాణపు పనులు ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో 1400మంది మహిళలకు పాడీ పశువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువుల ప్రదర్శనను ప్రారంభిస్తారన్నారు. పాడిగేదెల పంపిణీ కార్యక్రమంలో సుమారు 20వేల మంది మహిళలు పాల్గొంటారని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా జనగామ పట్టణానికి తాగునీరు, సాగునీటిని గోదావరి ద్వారా అందించే విషయమై తగిన నిర్ణయం తీసుకుని అవకాశం ఉందన్నారు.

శనివారం 30, అక్టోబర్ 2004

# 'మ్యాక్స్ భవనం అక్రమ కట్టడం కాదు'

జనగామ టౌన్,అక్టోబర్ 29 (ప్రభాతవార్త): రుద్రమ దేవి మహిళా మ్యాక్స్ సొసైటీ అక్రమ కట్టడం కాదని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు తమ వైఖరిని మార్చుకోవాలని సొసైటీ మహిళలు విజ్ఞప్తి చేశారు. సొసైటీ భవనంలో బోర్డు డైరెక్టర్స్ సమావేశం జరిగింది.గ్రామీణ ప్రాంత పేద బడుగు బలహీన వర్గాల మహిళలు ప్రతి రూపాయి కూడ బెట్టుకొని అద్దె భవనాలలో ఉంటూ అద్దె చెల్లించలేమని అప్పటి డిఆర్‌డిఎ అధికారులకు విన్నవించుకోగా పనికి ఆహారం పథకం కింద నిధులు మంజూరు ఇచ్చారని వారు పేర్కొన్నారు. అయితే భవన నిర్మాణం కోసం మున్సిపల్ నుండి అనుమతి కోరగా బిల్డింగ్ ఫీజ్, బెటర్‌మెంట్ చార్జీలు, మోటేషన్ ఫీజు, కన్వర్‌జేషన్ చార్జీలు కట్టామని మిగిలిన 55 వేల 375 రూపాయలు చెల్లించాల్సి ఉందని ఇవి నాలుగు దఫాలుగా చెల్లిస్తామని అధికారులను కోరామని వారు అన్నారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు వాస్తవాలు తెలుసుకొని సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ నిర్వాహకులు సుంకరి యాదగిరి, లక్ష్మణ్, మహిళలు పాల్గొన్నారు.

# జనగామ డివిజన్

■ జనగామ ■ పాలకుర్తి ■ రఘునాథపల్లి ■ దేవరుప్పల ■ లింగాలఘణపురం ■ నర్మెట

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి సత్యనారాయణ రావు, వేదికపై మంత్రి పొన్నాల లక్ష్మయ్య తదితరులు

జనగామ, అక్టోబర్ 29 (ప్రభాత వార్త) : విద్యార్థులకు చదువొక్కటే ముఖ్యం కాదని క్రీడల్లో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ప్రతి విద్యార్థి తనకు ఆసక్తి ఉన్న ఏదో ఒక క్రీడను ఎంచుకొని అందులో ప్రావీణ్యత సంపాదించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఎం.సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనగామ జోనల్ స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి వారు

## మంత్రి ఎమ్మెస్

ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి.ఇ.ఓ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు విద్య ఒక్కటే అధిక ప్రాధాన్యతగా తల్లిదండ్రులు వత్తిడి చేస్తుండడంతో వారు పొద్దున లేచింది మొదలు మూటల కొద్ది పుస్తకాలతో బడికి వెళ్ళడం తప్ప క్రీడల్లో పాల్గొనే అవకాశం లేకుండా పోతోందని దాంతో క్రీడల్లో మనం వెనుకబడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ జనగామ ప్రాంత విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మంచి గుర్తింపు పొందుతున్నారని వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా గుర్తింపు పొంది ఈ ప్రాంతానికి పేరు తేవాలని ఆయన కోరారు.

**రాబోయే డి.ఎస్.సిలో పి.ఇ.టిలకు అవకాశం**

రాబోయే డిఎస్సిలలో వ్యాయామ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిని కోరుతామని రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు.

**జీడికల్ దేవస్థానం అభివృద్ధికి కృషి : ఎమ్మెస్**

భద్రాచలం దేవస్థానం తర్వాత మంచి గుర్తింపు ఉన్న జీడికల్ వీరాచల దేవస్థానం అభివృద్ధితోపాటు ఈ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి దేవాదాయ శాఖ మంత్రి సత్యనారాయణ రావు కృషి చేయాలని జనగామ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నాల లక్ష్మయ్య కోరారు. అందుకు స్పందించిన మంత్రి సత్యనారాయణ రావు జీడికల్ దేవస్థానం తనకు కొత్త కాదని తాను చిన్నప్పుడు ఆ జాతరకు వెళ్ళి వచ్చానని, జనగామ ప్రాంతంతో తనకు మంచి సంబంధాలున్నాయని పేర్కొన్నారు. జీడికల్ దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్ రాజు, ఎంపిపి దూపటి రాజేశ్వరి, జడ్‌పిటిసి భైరపాక ప్రభాకర్, ఆర్.డి.ఓ ధర్మారెడ్డి, డిఎస్‌పి వర ప్రసాద్, ఎమ్మార్వో ప్రసాద్ రావు, ఎం.ఇ.ఓ శ్రీనివాస్, సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ భాస్క ర్ రెడ్డి, ఎం.ఎన్.ఆర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వాసు మంతెన, డిసిసి అధ్యక్షుడు గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య, కాంగ్రెస్ నాయకుడు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి కోతి ఉప్పలయ్య, బొల్లెపల్లి పుష్పలతోపాటు క్రీడోత్సవాల నిర్వాహణ కార్యదర్శి కృష్ణారావు, పి.ఇ.టిలు రవిందర్ రెడ్డి, మనోజ్ కుమార్, వాసు, ఖుద్దుస్, శ్రీరాంరెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ఫ్లోరైడ్ లేని మంచినీళ్ళు ఇప్పుడు మీ మంగిట్లో!
## తక్కువ ఖర్చు-అధిక లాభం-సంపూర్ణ ఆరోగ్యం శివాఎనలైటికల్ లక్ష్యం
# శివాఎనలైటికల్ వారి ఫ్లోరైడ్ నిర్మూలన పరికరము




**మా**నవ మనగడకు పీల్చేందుకు పరిశుభ్రమైన గాలి, త్రాగేందుకు మంచినీరు చాలా అవసరం. కలుషిత వాతావరణంలో నివసిస్తున్న మనం కనీసం శుభ్రం చేసిన నీటిని త్రాగగలగడమే మహాభాగ్యం. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అయితే నిత్యజీవితంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై త్రాగునీటి ప్రభావం ఎంతైనా వుంది. కలుషితమైన నీటిని అంటే ముఖ్యంగా **'ఫ్లోరైడ్'** శాతం అధికంగా వున్న 'నీటిని' త్రాగడం ద్వారా చిన్నపిల్లల నుండి వయో వృద్ధుల వరకు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ముఖ్యంగా ఎముకలకు, దంతాలకు, హానికలిగించే రకరకాల వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన నీటిని త్రాగటం మనభారతదేశంలో వున్న 700 మిలియన్ గ్రామీణ ప్రజలందరికి అవసరం. అయితే ప్రస్తుత పరిస్థితులలో పల్లెల్లో గాని, పట్టణాలలో గాని **'ఫ్లోరైడ్'** వున్న నీటిని త్రాగటం తప్పటంలేదు. ప్రతిఒక్కరికి **'ఫ్లోరైడ్'** లేని నీటిని అందించి ఆరోగ్యాన్ని కల్పించాలన్న శుభసంకల్పంతో ***"శివాఎనలైటికల్ వారు చేసిన పరిశోధనల ఫలితమే ఈ ఫ్లోరైడ్ నిరన్మూలనా పరికరం."*** ఇది అతి తక్కువ ఖర్చుతో నీటిలో వున్న **'ఫ్లోరైడ్'**ను సులభంగా తొలగించి పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన బంగారంలాంటి నీటిని అందిస్తుంది. అయితే ఇక ఆలస్యం దేనికి వెంటనే ***"శివాఎనలైటికల్"*** వారిని సంప్రదించి **'ఫ్లోరైడ్'** నిర్మూలనా పరికరాన్ని మీ సొంతం చేసుకొని జీవితాన్ని సుఖమయం చేసుకోండి.

***శివాఎనలైటికల్ వారి 'ఫ్లోరైడ్' నిర్మూలన పరికరము మీకు కలిగించే లాభాలు :***

- అతి తక్కువ ఖర్చుతో 'ఫ్లోరైడ్' లేని మంచినీళ్ళు లభ్యం.
- విద్యుత్తు అవసరం లేదు.
- ఎటువంటి హానికరమైన రసాయన వస్తువులు వాడబడలేదు. (100 % కాలుష్యరహితము)
- దీని నిర్వహణలో నైపుణ్యంగల పనివారి అవసరంలేదు ఎవరైనా సులభంగా వాడవచ్చు. చాలా సులభంగా పల్లెప్రజలు ఉపయోగించవచ్చు.
- నీటిలోని ఫ్లోరైడ్ శాతాన్ని 0.5 - 0.75 p.p.m కు తగ్గించి పరిశుభ్రమైన త్రాగునీటిని అందిస్తుంది.

***పరికరం ప్రత్యేకతలు :*** ***శివాఎనలైటికల్*** వారి పరికరాన్ని నీటి వంపులకు, ఓవర్‌హెడ్ ట్యాంకులకు, అతిచిన్న నీటిపథకాలకు ఉపయోగించుకోవచ్చు. ఈ పరికరాన్ని మన పొరుగు రాష్ట్రమైన కర్నాటకలో ఉపయోగించి అక్కడి ప్రజలు సంతృప్తిని, సానుకూలతను వ్యక్తం చేశారు. ***శివాఎనలైటికల్ ఫ్లోరైడ్*** నిర్మూలన పరికరము కర్నాటక గ్రామీణఅభివృద్ధి మరియు సాంకేతిక విభాగం, వారిచే ఆమోదించబడి ప్రభుత్వ అభినందనలను అందుకుంది.

***ఈ పరికరము ఈ క్రింద తెలిపిన నాలుగు సైజులలో లభించును.***

*a) 600 LPH ( litres per hour)*
*b) 1500 LPH ( litres per hour)*
*c) 2000 LPH ( litres per hour)*
*d) 2500 LPH ( litres per hour)*

**ప్రాతినిధ్యం లేని చోట పంపిణీదారులు, ఏజెంట్లు కావలెను.**



ఫ్లోరైడ్ నీటిని త్రాగటం ద్వారా దంత సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాలుడు

***మరిన్ని వివరములకు వెంటనే సంప్రదించండి.***

**SHIVA**
**ANALYTICALS (INDIA) LIMITED**
# 213 (539/A), Street No. 7, Lane No. 2, Himayatnagar,
Hyderabad-29. (INDIA) Tel : +91-40-2763 4967
Telefax : +91-40-2764 0044 E-mail : sctipl@hd1.vsnl.net.in
sctiplin@yahoo.co.in (ISO-9002, NABL Certified)

ఈనాడు
వరంగల్
ఆదివారం 22 ఆగస్టు 2004 ★ 20 పేజీలు

## హక్కుల సాధనకు ఐక్యమవుదాం

జనగామటౌన్, ఆగస్టు 20 (న్యూస్‌టుడే): హక్కుల సాధన కోసం మహిళలమంతా ఏకమై అన్నిరంగాలలో సమానత్వం సంపాదించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రా[illegible]పాధ్యక్షురాలు బత్తుల హైమావతి కోరారు. భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా విద్యావైజ్ఞానిక మహాసభల్ని జనగామలోని



సమావేశంలో మాట్లాడుతున్న మహిళాసంఘ నాయకురాలు హైమావతి

రుద్రమాదేవి మహిళా మాక్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించి పతాకావిష్కరణ [illegible]రు. మహాసభకు ఐద్వా [illegible]ల్లా అధ్యక్షురాలు నలి గంటి రత్నమాల అధ్యక్షత వహించగా డాక్టర్ గంగసాని విజయలక్ష్మి సభల్ని ప్రారంభించారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హైమావతి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మహిళల్లో ఓ మేరకు చైతన్యం పెరిగినప్పటికీ ఇంకా వెనుకబడే ఉన్నారన్నారు. సమాజంలో సగభాగమైన మహిళా లోకం ఏకమై ఉద్యమాలుచేయాలనిఆమె విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి మాట్లాడుతూ పాతకాలం నాటి ఆచార వ్యవహారాలకు ఆధునిక మహిళలు దూరంగా ఉండాలన్నారు. జనగామ ఎంపీపీ దూపటి రాజేశ్వరి మాట్లాడుతూ మహిళల్లో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మహాసభల్లో డివిజన్ కార్యదర్శి ఇర్రి అహల్య, నాయకురాలు సక్కుబాయి, లక్ష్మయ్య, పాముకృష్ణమూర్తి, బూడిద గోపి, కనకారెడ్డి, పాల్గొన్నారు.

## ముందు జాగ్రత్తతో వంట గ్యాసను పొదుపు చేయవచ్చు

జనగామటౌన్, ఆగస్టు 21 (న్యూస్‌టుడే): వంట గ్యాస్ వినియోగదారులు తగు జాగ్రత్తలు వహిస్తూ గ్యాసను పొదుపు చేసుకునే చర్యలు పాటించాలని భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ నెమురుగొమ్ముల ప్రదీప్‌రావు కోరారు. అనంత గ్యాస్ సర్వీస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రుద్రమాదేవి మాక్స్ సొసైటీ ఆవరణలో గ్యాస్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రదీప్‌రావు అధ్యక్షత వహించగా భారత్ పెట్రోలియం ఎల్.పి.జి. సీనియర్ సేల్స్ ఆఫీసర్ ఇ.వెంకటకృష్ణ పాల్గొని వంట గ్యాస్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని వివరించారు. గ్యాస్ సిలిండర్లకు ఉపయోగించే రబ్బర్ పైపుల్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలన్నారు. మంచి కంపెనీలకు చెందిన పైపుల్ని మాత్రమే వాడాలని కోరారు. గ్యాస్ పొదుపు చేసేందుకు తగిన వంట పాత్రల్ని ఉపయోగించాలన్నారు.



గ్యాస్‌పై మహిళలకు అవగాహన కల్గిస్తున్న వక్తలు

# ఈనాడు
## వరంగల్

శుక్రవారం 20 ఆగస్టు 2004 ★ 16 పేజీలు



## కాకతీయ గ్రామీణ బ్యాంక్
### జనగామ శాఖ

**21వ వార్షికోత్సవ శుభాకాంక్షలు**



శ్రీ వి.జగన్‌మోహన్ గారు
కె.జి.బి. ఛైర్మన్

కె.జి.బి. జనగామ శాఖ, ఖాతాదారులకు ఎన్నో విశిష్ట సేవలందిస్తూ, మా వ్యాపార, వాణిజ్య, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతూ నేటికి 21 సం॥రాలు పూర్తి చేసుకొని 22వ సం॥లోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా మా అభివృద్ధికి కృషి చేస్తున్న బ్రాంచి మేనేజర్ **శ్రీ బి.డి.కె.అప్పారావు** గారికి మరియు బ్రాంచి సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

**శ్రీ అనంత లక్ష్మి చిట్ ఫండ్ ప్రై. లి.**
నెహ్రూపార్క్ రోడ్, జనగామ
మేనేజింగ్ డైరెక్టర్ లయన్ యం.అశోక్

**వివేకానంద సామిల్, టింబర్ అండ్ బాంబూ**
జూనియర్ కాలేజీ ప్రక్కన జనగామ. ఫోన్: 221551
మా వద్ద యూవ కర్ర, తుమ్మకర్ర, యూప సైజులు, సెంట్రింగ్ చెక్క అతి తక్కువ ధరలకు లభించును.
ప్రొ: పాతికోటి చంద్రయ్య పాతికోటి బిక్షపతి

**క్రాంతి ఆటో మొబైల్స్ అగ్రో సర్వీసెస్**
డీలర్స్: మహీంద్రా ట్రాక్టర్స్
B.O.: సూర్యాపేట రోడ్, జనగాం, H.O.: ములుగు రోడ్, వరంగల్. Cell: 9849277293

**రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటీ జనగామ**
అధ్యక్షులు: చిర్ర సుగుణమ్మ
ముఖ్య కార్యనిర్వహణాధికారి: సుంకరి యాదగిరి

**గొడిసాల చినసోమయ్య**
టి.డి.పి. మండల పార్టీ ఉపాధ్యక్షులు
దేవరుప్పుల. 08716-323259, ఫోన్: 271548

**ఆకవరం సోమిరెడ్డి (ఎల్.ఐ.సి. ఏజెంట్)**
టి.ఆర్.ఎస్. దేవరుప్పుల మండల అధ్యక్షులు
గ్రా: పెద్దమడూరు, మం: దేవరుప్పుల, జి॥ వరంగల్. సెల్: 08716-323128

ఆంధ్రభూమి
వరంగల్
బుధవారం 18 ఆగస్టు 2004 12పేజీలు

## వృద్ధాశ్రమ స్థలాన్ని సందర్శించిన మంత్రి

జనగామ, ఆగస్టు 17: రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ నిర్మించనున్న వృద్ధ ఆశ్రమ స్థలాన్ని మంగళవారం మంత్రి పొన్నాల లక్ష్మయ్య సందర్శించారు. మంత్రికి సంస్థ అధ్యక్షురాలు చెర్ర సుగుణ స్వాగతం పలకగా శామీర్‌పేట, వసరమడ్ల శివారులలో కొనుగోలు చేసిన 13.26 ఎకరాల భూమిని మంత్రికి చూపించి భవన నిర్మాణ సముదాయానికి సంబంధించిన వివరాలను చెప్పారు. 250మంది నిరుపేద వృద్ధ మహిళలకు ఇక్కడ భోజన వసతి కల్పించడంతోపాటు వారికి చేతివృత్తులను నేర్పించేందుకు సంస్థ సంకల్పించిందని ఆమె తెలిపారు. మంత్రి వెంట సంస్థ ప్రతినిధులు సుంకరి యాదగిరి, కో-ఆర్డినేటర్ తాళ్ళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

The Largest Circulated Telugu Daily
వరంగల్
వార్త



బుధవారం 18, ఆగస్టు 2004 20 పేజీలు

## రుద్రమాదేవి వృద్ధాశ్రమ స్థలాన్ని పరిశీలించిన పొన్నాల

జనగామ పట్టణంలోని రుద్రమాదేవి మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించతలపె[illegible] వృద్ధాశ్రమ స్థలాన్ని రాష్ట్ర భారీ [illegible]రుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మంగళవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సి.ఇ.ఓ యాదగిరి, కో ఆర్డినేటర్ లక్ష్మన్, ఆర్.డి.ఓ, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

The Largest Circulated Telugu Daily

# వరంగల్ వార్త

శుక్రవారం 16, జూలై 2004 | 20 పేజీలు



## రుద్రమదేవి సొసైటీని సందర్శించిన ఎన్ఐఆర్డి బృందం

జనగామ టౌన్, జూలై 15 (ప్రభాత వార్త) : జాతీయ గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ (ఎన్ఐఆర్డి) ప్రతినిధులు పట్టణంలోని రుద్రమ దేవి మహిళా మ్యాక్స్ సొసైటీని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ ద్వారా మహిళలు చేసే పొదుపు, స్వయం ఉపాధి పొందే విధానాలను సొసైటి ఆడిటర్ కె.ఎల్.నర్సింహారావు ప్రతినిధులకు వివరించారు. ఇప్పటి వరకు రుద్రమదేవి పొదుపు సంఘం ద్వారా వందలాదిమంది మహిళలు స్వయం ఉపాధి పొందుతూ వారు ఆర్థిక ఇబ్బందులులేకుండా జీవనం సాగిస్తున్నారంటూ సంఘం నిర్మాణం, దాని పని తీరును ఆడిటర్ వారికి వివరించారు. ఎన్ఐఆర్డి హైదరాబాద్ సంస్థ ప్రతినిధి అరవింద్‌రాం నేతృత్వంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 32మంది ప్రతినిధులు మన రాష్ట్రంలో జరుగుతున్న ఎస్‌హెచ్‌జి (సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు) పొందే స్వయం ఉపాధిని పరిశీలించి ఆయా రాష్ట్రాల్లో ప్రవేశపెట్టేందుకు గల అవకాశాల కోసం సందర్శిస్తున్నారు. రుద్రమదేవి పొదుపు సంఘం చేస్తున్న స్వయం ఉపాధి కార్యక్రమాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ పర్యటనలో జార్ఖండ్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, పాండిచ్చేరి, న్యూ ఢిల్లీ, కేరళ రాష్ట్రాల బ్యాంక్ అధికారులు, డిఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు. బీహార్‌రాష్ట్రంలోని పాట్నా మహిళా అభివృద్ధి సంస్థ ఎం.డి సురేందర్ సింగ్ సిద్ధు, గుజరాత్ గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి అశోక్ సింగ్, జిల్లా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, రుద్రమదేవి మహిళా సొసైటి అధ్యక్ష, కార్యదర్శులు మేకల వెంకటలక్ష్మి, కొయ్యడ అరుణ, సొసైటీ నిర్వాహకులు సుంకర యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




ఎన్ఐఆర్డి బృందానికి అభివృద్ధిని వివరిస్తున్న ఎపిడి

ఆంధ్రభూమి
వరంగల్
శుక్రవారం 16 జూలై 2004 12 పేజీలు

# రుద్రమదేవి సంఘాన్ని సందర్శించిన అంతర్‌రాష్ట్ర ప్రతినిధి బృందం

జనగామ, జూలై 15: కోట్లాది రూపాయాల టర్నోవర్ సాధిస్తూ మహిళా పొదుపులో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిన జనగామ రుద్రమదేవి పరస్పర పొదుపుసంఘాన్ని గురువారం వివిధ కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఒక ప్రతినిధి బృందం సందర్శించి సంఘం పనితీరును పరిశీలించారు. అనంతరం ఇక్కడ డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న వెలుగుప్రాజెక్టు నిర్వాహణను కూడా పరిశీలించారు. ఈసందర్భంగా రుద్రమ సంఘంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డిఆర్‌డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంభన కోసం రుద్రమదేవి పరస్పర సహాయక పొదుపు సంఘం చేపడుతున్న సేవలను మరింత విస్తరించాలన్నారు.



ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ ఎపిడి ప్రశాంత్‌కుమార్

మేకల వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర శిశుసంక్షేమ అభివృద్ధి అధికారి సురేందర్‌గుప్త, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి అశోక్‌సింగ్ తర్మర్, తమిళనాడు గ్రామీణాభివృద్ధిసంస్థ ప్రాజెక్టుడైరెక్టర్ ఇదిమన్నర్ కూడా మహిళా సంఘాల ప్రతినిధులతో చర్చించారు. వడ్డీరేట్, బ్యాంకు లికేజీ, పొదుపుచేస్తున్న తీరును ఈబృందం అడిగి తెలుసుకుంది. తమ ప్రాంతాల్లో మహిళలను పొదుపువైపు నడిపించేందుకు అవసరమైన సూచనలు, సలహాలను వీరు సేకరించారు. కార్యక్రమంలో రుద్రమదేవి సంఘం ప్రతినిధులు యాదగిరి, లక్ష్మణ్, కెఎల్ఎన్ రావు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
శుక్రవారం 16 జులై 2004 ★ 16 పేజీలు




# గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎన్.ఐ.ఆర్.డి. బృందం


జనగామ, జులై 15 (న్యూస్‌టుడే):జిల్లాలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు, మహిళా సాధికారత కోసం అమలవుతున్న కార్యక్రమాలు, స్వయం సహాయక బృందాల ఆర్థిక ప్రగతిని పరిశీలించేందుకు జాతీయ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ(ఎన్.ఐ.ఆర్.డి.) ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల అధికారులు గురువారం జనగామ డివిజన్‌లో పర్యటించారు. తొలుత జనగామ కేంద్రంగా పొదుపు సంఘాలను నిర్వహిస్తున్న రుద్రమ మ్యాక్స్ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించారు. రుద్రమ సంస్థ వ్యవస్థాపకులు సుంకరి యాదగిరి, కోఆర్డినేటర్ లక్ష్మణ్, సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు మేకల వెంకటలక్ష్మి, కొయ్యడ అరుణ, ఆడిటర్ కె.ఎల్.ఎస్.రావు, సూపర్‌వైజర్లతో వారు చర్చల్లో పాల్గొన్నారు. బీహార్, జార్ఖండ్, గుజరాత్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, మిజోరాం, తమిళనాడు, ఢిల్లీ, కేరళ, పాండిచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన 32 మంది అధికారులు ఎన్.ఐ.ఆర్.డి. శిక్షణా కార్యక్రమంలో భాగంగా క్షేత్ర సందర్శనకు




ఎన్ఐఆర్‌డి వారికి కార్యక్రమాలను వివరిస్తున్న ప్రశాంత్‌కుమార్

వచ్చారని ఈ బృందానికి ఆధ్వర్యం వహించిన ఎన్.ఐ.ఆర్.డి. అధికారి అరవింద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. బీహార్ మహిళాభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. సురీందర్ సిద్దూ ఐ.ఎ.ఎస్., గుజరాత్ గ్రామీణాభివృద్ధి మంత్రి అదనపు వ్యక్తిగత కార్యదర్శి అశోక్‌సింగ్ టి.పర్మార్, రాష్ట్రంలోని వివిధ జిల్లాల డి.ఆర్.డి.ఏ. అధికారులు, బ్యాంకు అధికారులు రుద్రమ పొదుపు సంఘం బ్యాంకు స్థాయికి ఎదిగిన తీరును పరిశీలించారు. బ్యాంకు నిర్వహణ, పొదుపు, విశేషాలు, ఆర్థిక స్వయం పోషకత కోసం చేపట్టిన కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. రుణాల పంపిణీ, వసూళ్ళు, సంస్థ ప్రగతి పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని బ్యాంకులు కూడా ఇంత పకడ్బందీగా వ్యాపార లావాదేవీలు నిర్వహించలేక పోతున్నాయన్నారు. పొదుపు సంఘాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా నేరుగా వ్యక్తిగత రుణాలు మంజూరు చేయడంవల్ల వసూళ్ళు దివ్యంగా ఉన్నాయని, సంస్థలోని 12 వేల మంది సభ్యులు ప్రత్యక్షంగా అన్ని స్థాయిల్లో భాగస్వామ్యం కల్గి ఉండటం అభినందనీయమని బృందం అభిప్రాయపడింది. అనంతరం ఈ బృందం బచ్చన్నపేట, చేర్యాల, మద్దూరు గ్రామాల్లో ఎస్.హెచ్.జి.ల పనితీరు పరిశీలించింది. ఈ పర్యటనలో వారి వెంట డి.ఆర్.డి.ఏ. ఎ.పి.ఓ. ప్రశాంత్‌కుమార్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరంగల్



ఆంధ్రజ్యోతి

16 జూలై 2004 శుక్రవారం 16 పేజీలు


# రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీని సందర్శించిన ఎన్ఐఆర్డి బృందం



మ్యాక్స్ సొసైటీలో అధికారులతో చర్చిస్తున్న ఎన్ఐఆర్డి బృందం

జనగావం(టౌన్), జూలై 15(ఆన్లైన్): జనగామలోని రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటిని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ (ఎన్ఐఆర్డి) చెందిన ఐఎఎస్ అధికారుల బృందం సందర్శించి సొసైటీ కార్యక్రమాలు పనితీరు పరిశీలించింది. డిఆర్డిఎ ఎపిడి డి.ప్రశాంత కుమార్ సారధ్యంలో (న్యూఢిల్లీ) హ్యూమన్ డెవలప్మెంట్ అసిస్టెంట్ సెక్రటరీ అశోక్ సింగ్, తమిళనాడు దిండగల్ పిడి ఇదిమన్నార్, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడుకు చెందిన బ్యాంక్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు మేకల వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ సొసైటీ చేపట్టే కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహదకరంగా ఉన్నాయని అభినందించారు. సొసైటీ నిర్వహించిన డిఆర్ఎస్ అప్పుల బీమా, ఇతర పథకాల వివరాలు తీసుకున్నారు. కార్యక్రమంలో సిఇఓ సుంకరి యాదగిరి, కో-ఆర్డినేటర్ పి.లక్ష్మణ్లు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్



# గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎన్.ఐ.ఆర్.డి. బృందం

జనగామ, జులై 15 (న్యూస్‌టుడే):జిల్లాలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు, మహిళా సాధికారత కోసం అమలవుతున్న కార్యక్రమాలు, స్వయం సహాయక బృందాల ఆర్థిక ప్రగతిని పరిశీలించేందుకు జాతీయ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ(ఎన్.ఐ.ఆర్.డి.) ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల అధికారులు గురువారం జనగామ డివిజన్‌లో పర్యటించారు. తొలుత జనగామ కేంద్రంగా పొదుపు సంఘాలను నిర్వహిస్తున్న రుద్రమ మ్యాక్స్ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించారు. రుద్రమ సంస్థ వ్యవస్థాపకులు సుంకరి యాదగిరి, కోఆర్డినేటర్ లక్ష్మణ్, సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు మేకల వెంకటలక్ష్మి, కొయ్యడ అరుణ, ఆడిటర్ కె.ఎల్.ఎన్.రావు, సూపర్‌వైజర్లతో వారు చర్చల్లో పాల్గొన్నారు. బీహార్, జార్ఖండ్, గుజరాత్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, మిజోరాం, తమిళనాడు, ఢిల్లీ, కేరళ, పాండిచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన 32 మంది అధికారులు ఎన్.ఐ.ఆర్.డి. శిక్షణా కార్యక్రమంలో భాగంగా క్షేత్ర సందర్శనకు వచ్చారని ఈ బృందానికి ఆధ్వర్యం వహించిన ఎన్.ఐ.ఆర్.డి. అధికారి అరవింద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. బీహార్ మహిళాభివృద్ధి కార్పోరేషన్ ఎం.డి. సురీందర్ సిద్ధూ ఐ.ఎ.ఎస్., గుజరాత్ గ్రామీణాభివృద్ధి మంత్రి అదనపు వ్యక్తిగత కార్యదర్శి అశోక్‌సింగ్ టి.పర్మార్, రాష్ట్రంలోని వివిధ జిల్లాల డి.ఆర్.డి.ఏ. అధికారులు, బ్యాంకు అధికారులు రుద్రమ పొదుపు సంఘం బ్యాంకు స్థాయికి ఎదిగిన తీరును పరిశీలించారు. బ్యాంకు నిర్వహణ, పొదుపు, విశేషాలు, ఆర్థిక స్వయం పోషకత కోసం చేపట్టిన కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. రుణాల పంపిణీ, వసూళ్ళు, సంస్థ ప్రగతి పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని బ్యాంకులు కూడా ఇంత పకడ్బందీగా వ్యాపార లావాదేవీలు నిర్వహించలేకపోతున్నాయన్నారు. పొదుపు సంఘాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా నేరుగా వ్యక్తిగత రుణాలు మంజూరు చేయడంవల్ల వసూళ్ళు దివ్యంగా ఉన్నాయని, సంస్థలోని 12 వేల మంది సభ్యులు ప్రత్యక్షంగా అన్ని స్థాయిల్లో భాగస్వామ్యం కల్గి ఉండటం అభినందనీయమని బృందం అభిప్రాయపడింది. అనంతరం ఈ బృందం బచ్చన్నపేట, చేర్యాల, మద్దిముస్త్యాల గ్రామాల్లో ఎస్.హెచ్.జీ.ల పనితీరు పరిశీలించింది. ఈ పర్యటనలో వారి వెంట డి.ఆర్.డి.ఏ. ఎ.పి.ఓ. ప్రశాంత్‌కుమార్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఎన్ఐఆర్‌డి వారికి కార్యక్రమాలను వివరిస్తున్న ప్రశాంత్‌కుమార్

వరంగల్ ఆంధ్రజ్యోతి
1 జులై 2004 గురువారం 16 పేజీలు

# ఆదాయం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలి

## డిఆర్‌డిఏ, వెలుగు పిడి శ్రీధర్

జనగామ, జూన్ 30(ఆన్‌లైన్): రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ సభ్యులకు కేవలం పొదుపు కార్యక్రమాలే కాకుండా ఆదాయం పెంచే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహం అందించాలని డీఆర్‌డీఏ పీడీ, వెలుగుప్రాజెక్టు అధికారి చిత్తూరి శ్రీధర్ కోరారు. జనగామ రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ భవనంలో బుధవారం జరిగిన సూపర్‌వైజర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రుద్రమాదేవి భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. వేపగింజల కొనుగోళ్లు ఇతరత్రా ఆదాయం పెరిగే కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని, గతంలో దూడల పెంపకం కోసం ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంస్థ సిఇఓ సుంకరి యాదగిరి, కో-ఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్ ఆడిటర్ కెఎల్ఎన్.రావులు పాల్గొన్నారు.



సూపర్‌వైజర్ల సమావేశంలో మాట్లాడుతున్న పిడి శ్రీధర్

The Largest Circulated Telugu Daily
వరంగల్ వార్త
...రం 1, జులై 2004 20 పేజీలు

# 'మరిన్ని ఆదాయ మార్గాలను వెతకాలి'

జనగామ, జూన్ 30 (ప్రభాతవార్త) : కేవలం అప్పులు తీసుకుని వాటిని పొదుపు చేయడం ద్వారా ఆదాయం పొందడమే కాకుండా ఇతర ఆదాయ మార్గాలను కూడా వెతికి మహిళలు ఆర్థికంగా బలపడాలని జిల్లా వెలుగు, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్.శ్రీధర్ అన్నారు. స్థానిక రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యక్రమాలను వ్యాపారాలను, పాడి గేదెల రుణాలను, ఎరువుల అమ్మకాల వివరాలను అడిగి తెలుసుకుని సభ్యులు, నిర్వాహకులతో మాట్లాడారు. 'వెలుగు' ఆధ్వర్యంలో మహిళలు వేప గింజల వ్యాపారాన్ని ఈసారి కొత్తగా ప్రారంభించారని, అలాంటి కొత్తకొత్త ఆదాయ మార్గాలను వెతకాలని సూచించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు యాదగిరి, లక్ష్మణ్‌లు పి.డితో మాట్లాడుతూ రుద్రమదేవి భవన నిర్మాణం కోసం రూ.17 లక్షలు డిఆర్‌డిఎ గ్రాంట్‌గా ఇచ్చిందని, అందులో ఇంకా రూ.లక్ష రావాల్సి ఉందని చెప్పగా త్వరలో ఇప్పించడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. రుద్రమదేవి భవన నిర్మాణాన్ని, రుద్రమ వృద్ధాశ్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించాలని అనుకుంటున్నామని వారు తెలుపగా అందుకు తమ సహకారాన్ని అందజేస్తానని పి.డి శ్రీధర్ వివరించారు.

ఈనాడు
వరంగల్
గురువారం 1 జూలై 2004 ✦ 16 పేజీల

# ఆదాయ మార్గాలను అన్వేషించండి

## డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్

జనగామ, జూన్ 30 (న్యూస్‌టుడే): పొదుపుతో సాధించిన ఆర్థిక నిల్వలతో మరింత ఆదాయాన్ని పెంపొందించుకునే మార్గాలను అన్వేషించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పి.డి. సి. హెచ్. శ్రీధర్ సూచించారు. జనగామ కేంద్రంగా విస్తరించిన రుద్రమ మాక్ సొసైటీ కార్యక్రమాలను పరిశీలించే నిమిత్తం ఆయన బుధవారం స్థానిక సెంటర్‌ను సందర్శించారు.

సొసైటీ వ్యవస్థాపకులు సంస్థ నిర్వాహకులు సుంకరి యాదగిరి, తాల్క లక్ష్మణ్‌లు సంస్థ ఆర్థిక పురోభివృద్ధిని, సభ్యులు, గ్రూపుల వివరాలను, ఆదాయ, వ్యయాలను, సాధించిన విజయాలను పీడీకి వివరించారు. రుద్రమ సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకని డి.ఆర్.డి.ఎ. రు.17 లక్షల గ్రాంటును భవన నిర్మాణం కోసం ఇచ్చిందని, బకాయిగా ఉన్న రు.లక్ష విడుదల చేయాలని సంస్థ ప్రతినిదులు యాదగిరి, లక్ష్మణ్‌లు విజ్ఞప్తి చేయగా త్వరలో బకాయి మంజూరు చేస్తామని పీడీ శ్రీధర్ హామీ ఇచ్చారు.

# ఈనాడు వరంగల్

మంగళవారం 16 మార్చి 2004 ★ 16 పేజీలు


## 'రుద్రమ' చైతన్యానికి అచ్చెరువొందిన అధికారులు

జనగామ, మార్చి 15 (న్యూస్‌టుడే): స్థానిక రుద్రమ మ్యాక్స్ సొసైటీ 10 మంది సభ్యుల నుంచి 10వేల మందికి పైగా సభ్యులతో, కోట్ల రూపాయల టర్నోవర్‌తో బ్యాంకు స్థాయికి ఎదిగిన వైనాన్ని తెలుసుని కేంద్ర అధికారి విల్‌ఫ్రెడ్ లాక్రా అచ్చెరువొందారు. సోమవారం ఆయన రుద్రమ భవనాన్ని సందర్శించారు. కేవలం పొదుపునకే పరిమితం కావడం లేదని సాంఘిక దురాచారాల నిర్మూలనకు, సంక్షేమ పథకాల సద్వినియోగానికి 'రుద్రమ' సభ్యులు చేస్తున్న కృషిని వారి మాటలలోనే విని ఆయన అభినందించారు. మహిళాభివృద్ధి కమీషనర్ రామలక్ష్మి వారి మనసును ఆవిష్కరింపజేశారు. రుద్రమ వ్యవస్థాపకులు ఎస్. యాదగిరి, లక్ష్మణ్, అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి సుగుణ, పాల్గొన్నారు.



రుద్రమ మ్యాక్‌సొసైటీ సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

ఆకట్టుకున్న 'డ్వాక్రా' ఉత్పత్తులు: డి.ఆర్.డి.ఏ. శిక్షణ ద్వారా డివిజన్‌లోని వివిధ మహిళా పొదుపు సంఘాలు తాము తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. స్థానిక డి.ఆర్.డి.ఏ. శిక్షణా కేంద్రంలో జనగామ, పెంబర్తి, నెల్లుట్ల, చేర్యాల, ముస్త్యాల, మహిళా స్వయం సహాయక బృందాలు రూపొందించిన చీరెలు, బొమ్మలు, నకాషీ చిత్రాలు, ఎంబ్రాయిడరీ దుస్తులు, తినుబండారాలు, పాదరక్షలు చూసి కమిషనర్ రామలక్ష్మి అభినందించారు. బ్యాంకు మేనేజర్లు అప్పారావు, రాఘవరాజు, నాగరాజులు కేంద్ర అధికారితో సమావేశమయ్యారు. గృహిణి పథకంలో రాష్ట్రం దేశానికి ఆదర్శవంతంగా కావాలంటే బ్యాంకులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పి.డి. చిరంజీవులు, శ్రీధర్, ఎ.పి.ఓ. వసుమతి, ఎమ్మార్వో ప్రసాదరావు, ఎ.పి.డి. ప్రశాంతకుమార్, గ్లోరి, సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాలశీతలీకరణ కేంద్రాన్ని అధికారులు సందర్శించగా మేనేజర్ రవీంద్రబాబు కేంద్రం అభివృద్ధిని వివరించారు.

గిందన్న ఆరోపణపై రికార్డులను పరిశీలించి ప్రజల సమక్షంలో ఈ రోడ్డునాణ్యతను డిపిఓ చూశారు.

# పంచాయతీ వ్యవస్థ పటిష్టమైతేనే గ్రామాల అభివృద్ధి

న్యూస్‌ప్లాష్

జనగామ, మే 20: గ్రామాలు అభివృద్ధి చెందితేనే సమాజం ప్రగతి సాధిస్తుందని, అయితే పల్లెల పురోగతికి మూలమైన పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయాల్సిన బాధ్యత స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులపై ఉందని జనగామ ఆర్డీఓ మాణిక్ రావు అన్నారు. సోమవారం అంబేద్కర్‌నగర్‌లో రుద్రమ నవనిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జనగామ, లింగాలఘణపురం, నర్మెట, రఘునాథపల్లి మండలాలకు చెందిన సర్పంచ్‌లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆర్డీఓ ప్రారంభించారు. సంస్థ అధ్యక్షుడు సుంకరి యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా లభించిన హక్కులు, బాధ్యతలను సర్పంచ్‌లు సక్రమంగా నిర్వర్తించినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవగాహన కలిగేందుకు ఇది చక్కటి అవకాశమన్నారు. ఈసందర్భంగా 73వ రాజ్యాంగ సవరణలోని పంచాయతీ విధులు, బాధ్యతలతోపాటు 29 హక్కులు, గ్రామపంచాయతీలకు రాజ్యాంగపరంగా కల్పించిన అనేక అంశాలపై శిక్షణ ఇచ్చారు. గ్రామసభల నిర్వహణ, మినిట్స్, ఆదాయ వ్యయాలపై లింగాలఘణపురం ఎమ్మార్వో వెంకటేశ్వర్‌రెడ్డి సర్పంచ్‌లకు వివరించారు. సిడబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోదని 18జిల్లాల్లో రుద్రమ నవనిర్మాణసంస్థ వంటి 20స్వచ్ఛందసంస్థలు పంచాయతీరాజ్ వ్యవస్థపై పనిచేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జనగామ, రఘునాథపల్లి పంచాయతీరాజ్ ఇఓఆర్డీలు బాలకిషన్, ఎం.ప్రసాద్, ఎంపిపిలు దూపటి రాజేశ్వరి, బొల్లపల్లి వసంత రాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డుసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




సర్పంచ్‌ల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఆర్డీఓ మాణిక్‌రావు- న్యూస్‌ప్లాష్, జనగామ

# జనగామ డివిజన్

## గ్రామీణాభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

### రూరల్ డెవలప్‌మెంట్ సంయుక్త కార్యదర్శి విల్‌ఫ్రెడ్ లాక్రా

జనగామ, మార్చి 15 (ప్రభాతవార్త) : గ్రామీణాభివృద్ధి విషయంలో అధికారులు పూర్తిగా సహకరించాలని అధికారులు ప్రభుత్వ పథకాలను అమలు చేసే విషయంలో చిత్తశుద్ధిగా పనిచేస్తే ఫలితాలు బాగుంటాయని ప్రస్తుతం జనగామ ప్రాంతంలో అధికారులు పనితీరు ఎంతో బాగుందని రాష్ట్ర పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ విల్‌ఫ్రెడ్ లాక్రా, మహిళా స్వయం సహాయక సంఘాల రాష్ట్ర కమీషనర్ రామలక్ష్మి అన్నారు. సోమవారం వారు జనగామ మండలం లోని పలు గ్రామీణ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ముందుగా జనగామ మండలం పెంబర్తి గ్రామంలో గృహిణి పథకం ద్వారా నిర్మాణంలో ఉన్న ఇళ్ళను పరిశీలించారు.

గృహిణి పథకం విజయవంతానికి సహకరించండి : రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌ల్లోని ఒకరికి గృహిణి పథకం కింద సబ్సిడీతో కూడిన రుణాలిచ్చి సహకరిస్తుందని ఆ పథకాన్ని విజయవంతం చేయడానికి బ్యాంక్ అధికారులు చొరవ తీసుకోవాలని విల్‌ఫ్రెడ్ లాక్రా కోరారు. రాష్ట్రంలో గృహిణీ పథకానికి నిర్వాహకులుగా వ్యవహరిస్తున్న లాక్రా ఆ పథకం పనితీరును పరిశీలించారు.




అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు

**పశువుల కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన బృందం**

జనగామ పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రంలో బేఫ్ అనే సంస్థ నిర్వహిస్తున్న పశువుల కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాన్ని, పాడి గేదెలను, ఆవులను బృందం పరిశీలించి పనితీరును అడిగి తెలుసుకుంది.

ఈ సందర్భంగా డైరీ మేనేజర్ రవిందర్, పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ మర్రి పాపిరెడ్డి, కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు యాదగిరి, లక్ష్మన్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఆంధ్రజ్యోతి



16 మార్చి 2004 | మంగళవారం | 16 పేజీలు


## పొదుపు సంఘాల పనితీరును పరిశీలించిన

# గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు

జనగామ, మార్చి 15(ఆన్‌లైన్): కేంద్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీతోపాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, డిఆర్‌డిఎ అధికారుల బృందం సోమవారం జనగామ ప్రాంతంలోని పొదుపు సంఘాలను సందర్శించి పలు అభివృద్ధి పథకాల అమలుతీరును పరిశీలించారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆల్‌ఫ్రెడ్ లక్రా, రాష్ట్ర ఉమెన్ ఎన్‌పవర్‌మెంట్ అండ్ సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ కమిషనర్ శ్రీరామలక్ష్మి, వరంగల్ డిఆర్‌డిఎ పిడి చిత్తూరి శ్రీధర్, కరీంనగర్ పిడి చిరంజీవులు, కాకతీయ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ అప్పారావుతోపాటు ఎమ్మార్వో కె.ప్రసాదరావు ఇతర అధికారులు జనగామ మండలంలోని పెంబర్తి, యశ్వంతాపూర్ గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాలలో గృహిణీ పథకం ద్వారా మంజూరైన పక్కా గృహాల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం జనగామ పట్టణంలోని రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీని సందర్శించి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాక్స్ సొసైటీ అధ్యక్షురాలు మేకల వెంకటలక్ష్మి, సిఇవో సుంకరి యాదగిరి ఇతర సభ్యులతో సమావేశం నిర్వహించారు.



రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ మహిళలతో చర్చిస్తున్న జాయింట్ సెక్రటరీ అల్‌ఫ్రెడ్ లక్రా

ఆంధ్రభూమి
వరంగల్
మంగళవారం 16 మార్చి 2004, 12 పేజీలు
ఆంధ్రభూమి

# కేంద్ర గృహనిర్మాణ సంస్థ కార్యదర్శి సుడిగాలి పర్యటన



మహిళలతో ముచ్చటిస్తున్న కేంద్ర కార్యదర్శి విల్‌ఫ్రేడ్‌లాక్రా

జనగామ, మార్చి 15: కేంద్ర గృహనిర్మాణ సంస్థ సంయుక్త కార్యదర్శి విల్‌ఫ్రేడ్‌లాక్రా, రాష్ట్ర మహిళాభివృద్ధి, స్వయం ఉపాధి కమీషనర్ సీఎస్.రామలక్ష్మితోపాటు పలువురు ఉన్నతాధికారులు సోమవారం జనగామ మండలంలోని వివిధ ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన జరిపారు. పెంబర్తి, యశ్వంతపూర్‌లో గృహిణి పథకం కింద లబ్దిదారులు నిర్మించుకుంటున్న పక్కాగృహాలను వారు పరిశీలించారు. అనంతరం జనగామ పట్టణంలోని రుద్రమదేవి పొదుపు సంఘాన్ని సందర్శించి అక్కడి మహిళా సంఘం సభ్యులతో సమావేశమై వివిధ అంశాలపై వారితో ముచ్చటించారు. బ్యాంకు లింకేజీ ద్వారా పొదుపుమహిళలకు అందుతున్న సాయం, ఋణ సదుపాయంతో మహిళలు నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ వ్యాపారం వంటి అంశాలను వారు అడిగి తెలుసుకున్నారు. రుద్రమదేవి మహిళలు తమ అనుభవాలను వివరిస్తుండగా వారు ఆసక్తితో విన్నారు. ప్రభుత్వ సాయం లేకున్నా మహిళలు వివిధ రంగాల్లో బ్యాంకు లింకేజీతో ఉపాధి పొందుతున్న తీరును వారు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో బ్యాంకుసాయం లేకుండా పొదుపుసంఘాన్ని నడిపించే దిశగా ఆర్థిక పరిపుష్టి సాధించాలని వారు సూచించారు. అదే విధంగా సంస్థ తరుపున 20ఎకరాల్లో నిర్మించతలపెట్టిన ఓల్డ్‌ఏజ్ హోంపై కూడా వారు మహిళలను ప్రశ్నించారు. కెజిబి మేనేజర్ అప్పారావు తన బ్యాంకు అందిస్తున్న సాయాన్ని వివరించారు. అనంతరం జనగామ పాలశీతలీకరణ కేంద్రం, డిఆర్‌డిఏ శిక్షణాకేంద్రాన్ని వీరు సందర్శించారు. డిఆర్‌డిఏ ద్వారా శిక్షణ పొందిన మహిళలు తయారుచేసిన వస్తువులను కేంద్ర గృహనిర్మాణ సంస్థ సంయుక్త కార్యదర్శి, మహిళాభివృద్ధి కమీషనర్ తిలకించారు. మహిళా స్వయం ఉపాధికి అవసరమయ్యే ఋణాలను బ్యాంకులు మరింత పెంచాలని, గృహిణి పథకం కింద నిర్మాణమయ్యే ఇళ్ళను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. వీరివెంట జిల్లానుంచి బదిలీపై వెళ్లిన డిఆర్‌డిఏ పిడి చిరంజీవులు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, రుద్రమదేవి సంఘం కార్యదర్శి మేకల వెంకటలక్ష్మి, సంస్థ ప్రతినిధి తెల్కా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

The Largest Circulated Telugu Daily

# వరంగల్ వార్త



మంగళవారం 16, మార్చి 2004 20 పేజీలు

# గ్రామీణాభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

## రూరల్ డెవలప్‌మెంట్ సంయుక్త కార్యదర్శి విల్‌ఫ్రెడ్ లాక్రా

జనగామ, మార్చి 15 (ప్రభాతవార్త) : గ్రామీణాభివృద్ధి విషయంలో అధికారులు పూర్తిగా సహకరించాలని అధికారులు ప్రభుత్వ పథకాలను అమలు చేసే విషయంలో చిత్తశుద్ధిగా పనిచేస్తే ఫలితాలు బాగుంటాయని ప్రస్తుతం జనగామ ప్రాంతంలో అధికారులు పనితీరు ఎంతో బాగుందని రాష్ట్ర పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ విల్‌ఫ్రెడ్ లాక్రా, మహిళా స్వయం సహాయక సంఘాల రాష్ట్ర కమీషనర్ రామలక్ష్మి అన్నారు. సోమవారం వారు జనగామ మండలంలోని పలు గ్రామీణ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ముందుగా జనగామ మండలం పెంబర్తి గ్రామంలో గృహిణి పథకం ద్వారా నిర్మాణంలో ఉన్న ఇళ్ళను పరిశీలించారు.

**గృహిణి పథకం విజయవంతానికి సహకరించండి** : రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌ల్లోని ఒకరికి గృహిణి పథకం కింద సబ్సిడీతో కూడిన రుణాలిచ్చి సహకరిస్తుందని ఆ పథకాన్ని విజయవంతం చేయడానికి బ్యాంక్



అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు

అధికారులు చొరవ తీసుకోవాలని విల్‌ఫ్రెడ్ లాక్రా కోరారు. రాష్ట్రంలో గృహిణి పథకానికి నిర్వాహకులుగా వ్యవహరిస్తున్న లాక్రా ఆ పథకం పనితీరును పరిశీలించారు.

**పశువుల కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన బృందం**

జనగామ పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రంలో బేఫ్ అనే సంస్థ నిర్వహిస్తున్న పశువుల కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాన్ని, పాడి గేదెలను, ఆవులను బృందం పరిశీలించి పనితీరును అడిగి తెలుసుకుంది.

ఈ సందర్భంగా డైరీ మేనేజర్ రవిందర్, పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ మర్రి పాపిరెడ్డి, కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు యాదగిరి, లక్ష్మన్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వరంగల్

ప్రజాశక్తి

8 పేజీలు

మంగళవారం 16-3-2004


మంగళవారం 16-3-2004



పొదుపు సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ల్వాకా

# పొదుపు సంఘాలను సందర్శించిన కేంద్ర బృందం

(ప్రజాశక్తి విలేకరి - జనగామ)

జనగామలోని పలు పొదుపు సంఘాలను సోమవారం కేంద్ర బృందం సందర్శించింది. పరిశీలించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ పంచాయితీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్యదర్శి విల్ ఫ్రెడ్ ల్వాక్రా, ఉమెన్స్ ఎన్‌ఫోర్‌మెంట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ కమీషనర్ శ్రీరాజలక్ష్మి, వరంగల్, కరీంనగర్ డిఆర్‌డిఎ పిడిలు శ్రీధర్, చిరంజీవులు సందర్శించారు. పట్టణంలోని అతిపెద్ద పొదుపు సంఘమైన రుద్రమదేవి మహిళా మాక్స్‌సొసైటీ, పాలశీతలీకరణ కేంద్రం, డిఆర్‌డిఎ కార్యాలయం, పెంబర్తి, యశ్వాంతాపురంలోని గృహ నిర్మాణం పథకం కింద నిర్మింతమవుతున్న గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రుద్రమదేవి మాక్స్‌సొసైటీ డైరెక్టర్ల సమావేశం ఏర్పాటు చేశారు. బృందం సభు&యులు మాట్లాడుతూ పొదుపు అభివృద్ధిని పెంచుతుందన్నారు. పొదుపు చేసిన డబ్బు వారి అత్యవసర పరిస్థితులకు వాడుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మహిళల ఆధ్వర్యంలో రుద్రమదేవి మాక్స్ సొసైటీ ఏర్పడడం హర్షించదగిందన్నారు. పాలశీతలీకరణ కేంద్రాన్ని సందర్శించి పొదుపు సంఘాలు, పాడి దిగుబడి మహిళల పాత్ర గురించి అడిగి తెలుసుకున్నారు. సంఘాల్లో మహిళలు, రైతుల్ని భాగస్వాములను చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సహాకరం అందిస్తామన్నారు. బ్యాంకులు ఋణాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నాయని తెలిపారు. పెంబర్తి, యశ్వంతాపూర్‌లో గృహ నిర్మాణాలను సందర్శించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పొదుపు సంఘాలను సందర్శించిన వారిలో కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ అప్పారావు, జనగామ ఎమ్మార్వో కె.ప్రసాదరావు, రుద్రమదేవి మాక్స్ సొసైటీ డైరెక్టర్లు సుంకరి యాదగిరి, తాల్క లక్ష్మణ్, పాలశీతలీకరణ కేంద్రం డైరెక్టర్ రవీందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
★ 16 పేజీలు

# వస్తు ఉత్పత్తిల్లోనూ మహిళలు ఆసక్తి చూపాలి

జనగామటౌన్, మార్చి 8 (న్యూస్‌టుడే): మహిళల సంఘాలు పొదుపు వరకే పరిమితం కాకుండా వివిధ వస్తువుల్ని ఉత్పత్తి చేయడానికి కూడా ఆసక్తి చూపాలని కాకతీయ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వి.జగన్మోహన్‌రావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రమాదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం కిసాన్ భారతి కోఆపరేటివ్ లిమిటెడ్‌ల ఆధ్వర్యంలో వేలాది మంది మహిళలు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆ సొసైటీ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశానికి మేకల వెంకటలక్ష్మి అధ్యక్షత కేజీబీ ఛైర్మన్ జగన్మోహన్ రావు, నాబార్డు ఎ.జి.ఎం.లు ప్రసంగించారు. బ్యాంకుల ద్వారా పొందిన రుణాన్ని సద్వినియోగం చేసుకొని సరియైన సమయంలో తిరిగి చెల్లించి తోటి సభ్యులకు సహకరించాలని వారు కోరారు. వ్యవసాయ శాస్త్రజ్ఞులు డా. ఎస్.జలపతి రావు, జి.శివనారాయణ,లు మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ రంగంలో కూడా శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా వానపాముల సహాయంతో వర్మి కంపోస్టు ఎరువుల్ని తయారు చేసుకోవాలని కోరారు. అనంతరం 10 మహిళ పొదుపు సంఘాలకు రు.75 లక్షల విలువ గల చెక్కుల్ని అందజేశారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ టి.ఎ స్.రావు, రాంరెడ్డి, జి.కృష్ణారావు, డి.ఆర్.రావు, మాక్స్ సొసైటీ సి.ఇ.ఒ. యాదగిరి, కోఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, బ్యాంకు మేనేజర్ పి.కవిత పాల్గొన్నారు. స్త్రీ శక్తి



రుద్రమ మహిళా మాక్స్ సొసైటీ సభ్యులకు చెక్కులను పంపిణీ చేస్తున్న నాగభూషణం

ఆంధ్రభూమి
వరంగల్
మంగళవారం 9 మార్చి 2004 12 పేజీలు

ఆంధ్రభూమి
మంగళవారం 9 మార్చి 2004 వరంగల్


# కదంతొక్కిన నారీమణులు

జనగామ, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రుద్రమదేవి మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో పెద్దఎత్తున మహిళలు కదంతొక్కారు. ఆర్టీసి చౌరస్తానుంచి వేలాది మంది మహిళలు ప్రదర్శనగా వెళ్లి సంఘం ఆవరణలో సమావేశం అయ్యారు. మేకల వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభకు కాకతీయ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వి.జగన్మోహన్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మూడేళ్ళుగా బ్యాంకు లింకేజీ కింద 3.19కోట్లకు పైగా రుణాన్ని సంఘానికి అందజేసి మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదం చేసామని చెప్పారు. మహిళలు వివిధ రూపాల్లో బ్యాంకులనుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని విజ్ఞప్తిచేసారు. మలేషియా, ఉగండా నుంచి సందర్శకులు ఈసంఘాన్ని సందర్శించడం గొప్పవిషయమని కొనియాడారు. నాబార్డు ఎజిఎం మాట్లాడుతూ మహిళలు సాధించాలనుకున్నది పట్టుదలతో ముందుకుపోతున్నారని చెప్పారు. డాక్టర్ జలపతి రావు, డాక్టర్ జి.ఆదినారాయణ, క్రిబ్కో మార్కెటింగ్ మేనేజర్ టిఎస్ రావు, ప్రతినిధులు రామరెడ్డి, కృష్ణారెడ్డి, డి.ఆర్ రావు, పాలఉత్పత్తిదారుల అధ్యక్షులు మర్రి పాపిరెడ్డి, మహిళా సంఘం నాయకురాలు అహల్య, సంస్థ సిఇఓ. సుంకరి యాదగిరి, కో-ఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, బ్యాంకు మేనేజర్ పోగుల కవిత పాల్గొన్నారు. ఈసందర్భంగా వివిధ శాఖలకు చెందిన మహిళలకు 75లక్షల రుణాలను పంపిణీచేసారు.



పట్టణంలో మహిళాసంఘాల భారీ ప్రదర్శన

9 MAR 2004




# గళమెత్తిన మహిళా లోకం

9 MAR 2004

జనగామ, మార్చి 8(వి.వి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా జనగామ లో పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని బాలవికాస, క్రాప్స్, రుద్రమదేవి పొదుపు సంఘాలతో పాటు తెలుగుదేశం పార్టీ కూడా మహిళా దినోత్సవ వేడుకలను జరిపాయి. కాగా బాలవికాస సంస్థ బస్టాండ్ సమీపంలోని చర్చిలో సభ నిర్వహించారు. రుద్రమదేవి సంస్థ వారు బస్టాండ్ నుండి సంస్థ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం సభ్యులకు చెక్కులను అందజేశారు. తెలుగుదేశం పార్టీ క్రిస్టన్ గ్రౌండ్ నుండి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా సంక్షేమం కోసం చేపట్టిన పనుల గురించి వివరించారు. క్రాప్స్ సంస్థ కూడా పట్టణంలో భారీ మహిళా ర్యాలి నిర్వహించింది. పట్టణంలో విడివిడిగా ఎవరికి వారే మహిళా దినోత్సవ వేడుకలు జరపడం గమనార్హం.

**లింగాల ఘనపురంలో ...**

జనగామ డివిజన్ లింగాల ఘనపురం మండల కేంద్రంతో పాటు మండలంలోని నెల్లుట్ల, కుందారం, చీటూరు తదితర గ్రామాల్లో మహిళా దినోత్సవం సందర్భంగా భారీ ఊరేగింపు జరిగింది. ఈ ర్యాలిలో ఎంపిపి బొల్లం వసంతరాణితో పాటు మండలంలోని మహిళా ప్రజా ప్రతినిధులు రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీ' ఆధ్వర్యంలో మహిళలు ఈ ర్యాలిలో పాల్గొన్నారు.